ప్రజాశక్తి

మంగళవారం 29 జులై 2025 8 పేజీలు





ప్రకాశం బాపట్ల



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజా సమస్యలపై

స్పందించని అధికారులపై చర్యలు

- పీజీఆర్ఎస్‌లో వచ్చే వినతులను వెంటనే పరిష్కరించాలి
- రాష్ట్రస్థాయి సర్వేలో బాపట్ల 19వ స్థానం..
- అధికారుల పనితీరుపై కలెక్టర్ మురళి తీవ్ర అసంతృప్తి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు ఏ మాత్రం అలసత్వం చూపినా సహించబోమని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠినచర్యలు తప్పవని కలెక్టర్ జె.వెంకటమురళి హెచ్చరించారు. సోమవారం బాపట్ల కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీలు నేరుగా స్వీకరించారు. అధికారులు తీసుకోవలసిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతులను తక్షణమే పరిష్కరించేలా పూర్తి బాధ్యతతో అధికారులు వ్యవహరించాలన్నారు. మొత్తం 200 వినతులు అందగా.. పలు సమస్యలకు తన సమక్షంలోనే పరిష్కార సూచనలు ఇచ్చారు. మిగిలిన వినతులను సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ స్థాయిలో పరిష్కారానికి సంబంధించిన విషయాలను రాష్ట్రానికి ▶ 2లో

మార్గదర్శి.. ఎవరు.? ఎక్కడ.?



భూములు.. గనులు.. అడవులు.. తీరప్రాంతం ఇలా ప్రకృతివనరులను కైవసం చేసుకుని కోట్లాది రూపాయలు సంపాదించుకున్న పెట్టుబడిదారులు, వ్యాపారులు రానురానూ రాజకీయ నేతలుగా అవతారమెత్తుతున్నారు. సహజ వనరులతో సంపాదించిన సొమ్మును రాజకీయాల్లోకి వచ్చాక వినియోగించుకుంటున్నారు. వీళ్లే బ్యాంకుల్లోనూ రుణాల రూపంలో కోట్లాది రూపాయలు తీసుకుంటున్నారు. వాటిని ఏ మేరకు తిరిగి చెల్లిస్తున్నారో చూస్తున్నాం. కొద్దిమంది మాత్రమే పరిశ్రమలను నడుపుతూ పారిశ్రామికవేత్తలుగా ఉన్నారు. ఇప్పుడు వీళ్లు పేదలను దత్తత తీసుకునే ఆలోచన చేస్తారా?

- పేదల దత్తతకు ముందుకు రాని సంపన్నులు
- జిల్లాలో ప్రశ్నార్ధకంగా మారిన పి-4 పథకం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 పథకానికి పారిశ్రామిక వేత్తలు సహకరిస్తున్నారా? సాయం చేసే స్థితిలో ఉన్నారా? అంటే ఎక్కడా ఎవరూ కనిపించడం లేదు. ఇలా పేదలను దత్తత తీసుకునే సంపన్నులను 'మార్గదర్శి'గా పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున వ్యయప్రయాసలు పడుతోంది. అయితే ఎవరూ ముందుకు రావడం లేదు. ఎక్కడా తాము పేదలను దత్తత తీసుకుంటామని ముందుకు వచ్చిన దాఖలాల్లేవు. ఈ స్థితిలో పి-4 పథకం ఎలా ముందుకు పోతుందన్నదే ప్రశ్నార్ధకంగా మారింది. మూడు నెల లుగా దీనిపై కసరత్తు సాగుతోంది. జిల్లాలోనూ ఈ పథకం కింద అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు 74 వేల కుటుంబాలను ఇప్పటికే యంత్రాంగం గుర్తించింది. విద్య, వైద్యంతో పాటు కుటుంబాల్లో ఆర్థిక పరిస్థితులు మెరుగుపర్చడంతో పాటు ఇప్పుడున్న స్థితి నుంచి మెరుగైన స్థితికి కుటుంబం ఎదిగేలా మార్గదర్శి ఉపయోగపడాలి. ఇది మాటల్లో అనుకున్నంత సులువుగా ఉండదు. కుటుంబాలను దత్తత తీసుకోవడం పెద్ద సమస్యగా భావిస్తున్నారు. గుడి లేదా తిరునాళ్ల, సంబరాలు, ఊరేగింపుల వాళ్లు వస్తే పదోపరకో ఇస్తున్నారే తప్ప పేదలను ఆదుకునేందుకు ఎవరూ ముందుకు వచ్చే పరిస్థితి లేదు. గ్రామాల్లోనూ కొందరు చందాలు వేసుకొని లక్షలాది రూపాయలతో గుడులు కడుతున్నారు. ఈ తరహా వ్యవహారాలు బాగా పెరిగాయి. అదే ▶ 2లో

ట్రంకురోడ్డు విస్తరణ

మాస్టర్ ప్లాన్ ప్రకారమే..

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాస్టర్ ప్లాన్ ప్రకారమే ట్రంక్ రోడ్డు విస్తరణకు చేపడుతామని, ఇందుకు వ్యాపారులు సహకరించాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు కోరారు. నగర అభివృద్ధిలో వ్యాపారస్తులు కూడా భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ది ట్రంక్ రోడ్డు షాప్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో దామచర్ల మాట్లాడారు. రోడ్డు విస్తరణలో ఏ ఒక్క వ్యాపారి నష్ట పోకుండా ప్రత్యామ్నాయం చూపుతామని హామీ ఇచ్చారు. సమావేశంలో మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, మంత్రి శ్రీను, తాతా ప్రసాద్, ది ట్రంక్ రోడ్ షాప్ బిల్డింగ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దామచర్ల

స్మార్ట్‌మీటర్లను

నిలుపుదల చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు

5లో ▲



కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు, మహిళలు

మత్తు పదార్థాలపై ఉక్కుపాదం

- అసాంఘిక కార్యకలాపాల కట్టడి కోసం..
- డ్రోన్లను వినియోగించాలి
- ఎస్పీ తుషార్‌డూడీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గంజాయి, ఇతర మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపాలని, వాటిని రవాణా చేసే వారి నుండి వినియోగించే వారి వరకు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి నియంత్రించాలని, కేసులు కట్టినప్పటికీ తమ ప్రవర్తన మార్చుకోని వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ తుషార్‌డూడీ పోలీసు అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో జిల్లాలోని సిఐలు, ఆ పైస్థాయి అధికారులతో అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశాన్ని ఎస్పీ నిర్వహించారు. గత ఆరు నెలల్లో నమోదైన కేసులు, పోలీసులు సాధించిన పురోగతి, సాధించవలసిన లక్ష్యాల గురించి పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం గత ఆరు నెలల్లో అనేక విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల కట్టడి కోసం డ్రోన్‌లను వినియోగించుకోవాలని చెప్పారు. రాత్రి సమయాలలో గస్తీ వ్యవస్థను మరింత పటిష్టపరిచి నేరాల నియంత్రణ చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యపానం చేసే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్క అధికారి డ్రోన్లను ఉపయోగిస్తూ అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నారు.

మొదటి త్రైమాసికంలో లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులను పరిష్కారం చేసిన అద్దంకి సీఐ సుబ్బరాజు, రెండో త్రైమాసికంలో లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులను పరిష్కారం చేసిన బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ ▶ 2లో



మాట్లాడుతున్న ఎస్పీ తుషార్‌డూడీ

'మెప్మా'లో మోసపోయిన మహిళలకు

న్యాయం చేయాలని నిరసన

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రేపల్లె మెప్మాలో దొంగ గ్రూపుల పేరుతో రూ.2 కోట్ల అవినీతి జరిగిందని, మోసపోయిన మహిళలకు న్యాయం చేయాలని, అవినీతిలో భాగమైన మెప్మా సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని బాధిత మహిళలు సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ఐద్వా బాపట్ల జిల్లా నాయకులు టి.సుభాషిణి మాట్లాడుతూ రేపల్లె పట్టణంలో 21వ వార్డు పరిధిలో పేద మహిళల పేరుతో దొంగ గ్రూపులు ఏర్పాటు చేసి రూ.2 కోట్లకు పైగా మెప్మా సిబ్బంది అవినీతి చేస్తే కేవలం పోలీస్ కేసు పెట్టి.. ఒక్క ఆర్పీని మాత్రమే బాధ్యులుగా చేశారన్నారు. దొంగ గ్రూపులకు లోన్లు రిఫర్ చేసి సంతకాలు చేసిన మెప్మా, ఇతర సిబ్బందిపై కూడా చర్యలు తీసుకోవాలని, అప్పుడే ఇలాంటి ఘటనలు జరగకుండా ఉంటాయని అన్నారు. రేపల్లె పట్టణ ఎన్టీఆర్ నగర అభివద్ధి కమిటీ గౌరవాధ్యక్షులు, సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. మణిలాల్ మాట్లాడుతూ రేపల్లె పట్టణంలో పీఎంఎవై ఎన్టీఆర్ నగర్ ▶ 2లో

మార్గదర్శి..ఎవరు.? ఎక్కడ.?

(మొదటిపేజీ తరువాయి)

జనం గ్రామంలో పేదల కోసం పైసా ఇవ్వరు. ఎక్కడైనా పేద కుటుంబాల్లో ఫీజులకు డబ్బుల్లేక చదువులు ఆగినా పట్టించుకోరు. కారణం సామాజిక స్పృహ లేకనే.. మనం ఇచ్చే పది రూపాయలు దేనికిస్తే సమాజం అభివృద్ధి చెందుతుందనే ఆలోచన తక్కువగా ఉంది. పది మందికీ ఉపయోగపడే కార్యక్రమాలకు ఎవరూ ముందుకు వచ్చే స్థితి కనిపించడం లేదు. ఇక ఈ పథకం ఆచరణలో సాధ్యమవుతుందా? లేదా? అనేదీ ఆలోచించకుండా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంది. పదేపదే సమీక్షలు చేస్తున్నారు. ఎంత చేసినా మార్గ దర్శులు కనిపించడం లేదు. దీంతో ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులను పిల్లల ను దత్తత తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ప్రధానోపాధ్యాయుడు నలుగురు పిల్లలను, ఉపాధ్యాయులు ఇద్దరు పిల్లలను దత్తత తీసుకో వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దీనిపై ఉపాధ్యాయులు భగ్గుమంటున్నారు. పి-4 వంటి పథకాల్లో ఉపాధ్యాయులను నిర్బంధించవద్దని యుటిఎఫ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించింది. ఇక జిల్లాలో సంపన్నులు లేరా? అంటే అనేక రంగాల్లో ఉన్నారు. జిల్లా అధికారులు కూడా గ్రానైట్ రంగంపై ఎక్కువగా ఆశ పెట్టుకున్నారు. ఈ రంగంలో అందరూ రాజకీయ నేతలే ఉన్నారు. వారి అనుచరులే గనులను లీజులకు తీసుకున్నారు. ఇప్పుడు ఆ రంగంలో ఎవరూ ముందుకు రావడం లేదు. జిల్లాలో ప్రధాన రాజకీయపార్టీల మనుగడే గ్రానైట్‌పై ఆధార పడింది. ఈ రంగం నుంచే అనేక రూపాల్లో కోట్లలో వ్యాపారం నడుస్తోంది. రవాణా రంగం పెద్దఎత్తున విస్తరించింది. గ్రానైట్ రాయి విదేశాలకు ఎగుమతి అవుతోంది. ఇంత ఆదాయం ఉన్న గ్రానైట్ రంగం నుంచే మార్గదర్శులు చాలా తక్కువగా ఉన్నారు. ఇంకా అనేక పరిశ్రమలున్నాయి. ఆక్వా, గ్రానైట్ పాలిషింగ్, పొగాకు, పండ్ల తోటలు, సుబాబుల్, జామాయిల్ వ్యాపారులు, జిన్నింగు మిల్లులు, రైస్‌మిల్లులు, ఆయిల్ మిల్లులు ఉన్నాయి. గుళ్లాపల్లి పరిశ్రమల కేంద్రంలోనూ అనేక రకాల పరిశ్రమలున్నాయి. ఈ రంగాల నుంచి రాజ కీయ నేతలకు చందాల రూపంలో పోతున్నా యి. పి-4 పథకానికి ఆశించిన స్పందన ఈ వర్గాల నుంచి కనిపించడం లేదు. ఇక బ్యాంకుల నుంచి కోట్లు..కోట్లు తీసుకునే వ్యాపారులు ఎవరైనా ముందుకు వచ్చారా? అంటే ఎవరూ లేరు. వైద్యశాలలు కూడా భాగానే విస్తరిం చాయి. అయితే పేదలకు కనీసం ప్రవేటు ఆసుపత్రుల్లో తక్కువ ఖర్చుకైనా వైద్యం చేస్తారా? అంటే అదీ లేదు. ముక్కుపిండి పలు రూపాల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఏదొక రూపంలో సబ్సిడీలు, పన్నుల మినహాయింపులు పొందే సంస్థలు కూడా సాయం చేయడానికి వీలుంది. అయితే ఏ రంగం నుంచీ సానుకూలత లేదు. అంటే ఆచరణలో పి-4 పథకం ముందుకు సాగడం లేదు. పేదలను అభివృద్ధి చేయడానికి ఈ తరహా సాయాలు, పిలుపులు గతంలో ఎప్పుడూ లేవు. ఎక్కడా ఇలా అభివృద్ధి చేసిన దాఖలాలూ కనిపించడం లేదు. సంపన్నులు అసలు సాయాలు చేయడం లేదా? అంటే కొందరు చేస్తున్నారు. ఏదో తమ ప్రయోజనాలు, ప్రచా రాల కోసం కొందరు పేదలకు సాయాలు చేస్తున్నారు. రూపాయి ఇచ్చి పది రూపాయల ప్రచారాలు చేసుకునే బాపతూ లేకపోలేదు. ఏదే మైనా పేదలను అభివృద్ధి చేయడానికి తెరపైకి తెచ్చిన పి-4 పథకం వ్యయప్రయాసలు పడుతోంది. అధికారులకూసవాలుగా మారింది.

స్పందించని అధికారులపై చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

నివేదించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారంపై రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సమీక్షలో బాపట్ల జిల్లా 19వ స్థానంలో నిలవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, ఇది జిల్లా అధికారుల పనితీరుకు, అలసత్వానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఇకపై ప్రజలతో మర్యాదగా వ్యవహరించి, వారి సమస్యలను ఓపికగా విని, పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాబోయే సమీక్షలో జిల్లా స్థానం మెరుగుపడకపోతే, నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏ ఒక్క అధికారిని కూడా ఉపేక్షించబోమని, కఠినచర్యలు తప్పవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, ఆర్డిఓ గ్లోరియా, డిఆర్‌డిఏ పీడీ శ్రీనివాస్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలపై ఉక్కుపాదం

(మొదటిపేజీ తరువాయి)

ఆర్.రాంబాబు, దొంగతనాల కేసుల్లో ప్రాపర్టీ రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రేపల్లె పట్టణ ఇన్స్పెక్టర్ ఏ మల్లికార్జున రావు, మార్టూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శేషగిరిరావు, చీరాల వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్ సుబ్బారావు, వేమూరు సీఐ పి ఆంజనేయులు, రేపల్లె రూరల్ సీఐ ఆర్ సురేష్ బాబులకు ప్రశంస పత్రాలు అందజేశారు. గత ఆరు నెలల్లో కోర్టు కానిస్టేబుల్ గా ఉత్తమ ప్రతిభ కనబరిచి నేరస్థులకు శిక్షలు పడటానికి కషిచేసిన మార్టూరు కానిస్టేబుల్ కిరణ్, బాపట్ల రూరల్ కానిస్టేబుల్ శివయ్య, చిన్న గంజాం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, రేపల్లె పట్టణ కానిస్టేబుల్ కరీముల్ల, బల్లికురవ కానిస్టేబుల్ నాగార్జున లను జిల్లా ఎస్పీ అభినందించి ప్రశంశాపత్రాలు అందజేశారు.

న్యాయం చేయాలని నిరసన

(మొదటిపేజీ తరువాయి)

(పాత జగనన్న కాలనీ)లో వీధిలైట్లు, మంచినీటి సదుపాయాలు, పూర్తి స్థాయిలో పారిశుధ్య నిర్వహణ లాంటి కనీస సదుపాయాలు కూడా కల్పించడం లేదన్నారు. వర్షం వస్తే మట్టి రోడ్ల మీద మోకాలు వరకు నీళ్లు నిలబడటంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. అనంతరం కలెక్టర్ వెంకటమురళిని కలసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఎంఏవై ఎన్టీఆర్ నగర్ అభివద్ధి కమిటీ కన్వీనర్ వి,ధనమ్మ, కమిటీ సభ్యులు, టి.కష్ణమోహన్, కె.నాంచారమ్మ, ఎస్ కె.ఫర్జానా, గౌసే, కె.వీరాంజనేయులు, ఎస్‌కే.ఆశ, ఐద్వా మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రకటన

అద్దంకి మండలం, గోపాలపురం గ్రామం చెందిన నా క్లయింట్ చెన్నుపాటి వెంకట నారాయణ గారి భార్య వెంకట శ్రీ లక్ష్మి యిచ్చిన సంజాయిషి మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా. నా క్లయింట్ ఆమె తన వ్యక్తిగత అవసరల నిమిత్తం తేది : 21-07-2025 ఉదయం 11:50 ని.లకు ఆమె భర్త తో పాటు అద్దంకి లోని పోతురాజుగండి పోతురాజు గండి వద్దగల సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వచ్చుమార్గ మధ్యలో తనకు సంభందించిన సెంట్రల్ బ్యాంకు అఫ్ ఇండియా బ్యాంకు పాస్ బుక్ మరియు చెక్కు No.s. 014181 to 014200 గల బుక్ పోయినది. సదరు చెక్కు బుక్ లోని రెండు చెక్కుల పై నా క్లయింట్ సంతకాలు చేసియున్నారు. సదరు చెక్కులను స్వీకరించవద్దని సంభందిత బ్యాంకు అధికారులకు కూడా తెలియపరచటమైనది. మరియు సదరు విషయమై అద్దంకి పోలీస్ స్టేషన్ లో కూడా రిపోర్ట్ ఇవ్వడం జరిగినది. కావున ఎవరైనను పై తెలిపిన నెంబర్ల చెక్కులను ఉపయోగించి ఎటువంటి, అక్రమ లావాదేవీలు ఎవరితో జరిపిననూ అవి నా క్లయింట్‌ను ఏవిధముగా భద్దపరచజాలవన్నీ యిందు మూలంగా యావన్మందికి తెలియచేయట మైనది. సదరు చెక్కు బుక్ మరియు బ్యాంక్ పాస్ బుక్ వారికైనా దొరికిన యడల ఈ క్రింది చెప్పబడిన ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరు.

స్థలం : అద్దంకి
తేది 28-07-2025

M. ప్రకాష్, అడ్వొకేట్, అద్దంకి.
Ph.No. 9989157463

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP 6/2025
in
O.S 672/2023

అద్దంకి రాజశేఖర్ .. డిహెచ్‌ఆర్
యెదరి
రావూరి దిలీప్ కుమార్ .. జెడిఆర్

టు,
జెడిఆర్ చిరునామా
రావూరి దిలీప్ కుమార్ తండ్రి వెంకటరాజులయ్య,
మస్తాన్ దర్గా ఎదురుగా, ప్రభుత్వ హాస్పిటల్ దగ్గర,
కంభం గ్రామం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటిషన్‌లో పిటిషన్ పరిహారం కొరకు డిహెచ్‌ఆర్ మీపై పిటిషన్ దాఖలు చేసి యున్నందున, మీకు నోటీసు నిమిత్తము 01-08-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 01-08-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు పిటిషన్ ను విమర్శించి తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 01-08-2025

ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
డిహెచ్‌ఆర్ పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. 476/2023
in
I.A. 477/2023
in
I.A. 478/2022 in
O.S. 240/2021

వాకా లక్ష్మయ్య .. పిటిషనరు/వాది
వర్సస్
జెట్టి రామరాజు (మరణించారు) అతని వారసులు .. రెస్పాండెంట్
జెట్టి నారాయణ .. రెస్పాండెంట్/ ప్రోపోజుదు
2వ ప్రతివాది

టు,
ప్రతివాది చిరునామా:
2వప్రతివాది) జెట్టి నారాయణ
తండ్రి లేటు జెట్టి రామరాజు,
వయసు సుమారు 40 సం.లు, హిందూ,
ఆర్మీ, అచంపేట పోస్టు మరియు గ్రామం,
రాచెర్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మూడు పిటిషన్లు దావా ప్లైంటు పరిహారం రాగోరి మీ పై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 29 తేదీ జులై నెల 2025 సం: లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేని చో మీ పరోక్షమునందు దావా విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గిద్దలూరు
తేదీ : 28-07-2025 ఇట్లు

శ్రీ షేక్ యాసిన్ బాషా,
అడ్వకేట్, గిద్దలూరు,
సెల్ నెం. 9346513649

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 74/2025

సిద్దబోయిన శ్రీరాములు .. వాది
యెదరి
బొర్రా వెంకటేశ్వర్లు .. ప్రతివాది

To
ప్రతివాది చిరునామా
బొర్రా వెంకటేశ్వర్లు తండ్రి వెంకటయ్య,
వీఆర్‌ఓ, నడింపల్లి గ్రామం,
కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 31-07-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుకతేదీ:31-07-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పైకోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 31-07-2025

ఇట్లు
కాకునూరి హిమశేఖర్ రెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 30/2008

షేక్ బాషా (డైడ్) వగైరాలు .... వాదులు
V/s
బూదాటి సాంబశివరావు (డైడ్) వగైరాలు
... ప్రతివాదులు

దావా సమను

To
D-14) బూదాటి శ్రీనివాసరావు
S/o వెంకటసుబ్బయ్య
గుద్దేటివారి వీధి, పొదిలి, ప్రకాశం జిల్లా

వాదులు మీపై మరి కొంతమంది పై శాశ్వత ఇంజక్షన్ ఉత్తర్వులు కోరుచూ పై దావా దాఖలు చేయగా, మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా దావాపై మీ అభ్యంతరములు ఏమైనా ఉంటే అట్టివి పై కోర్టు ఎదుట తేది 04-08-2025 న ఉదయం 10.30 ని.లకు హాజరై తెలుపుకొన గలరు. లేనిచో దావా మీపరోక్షముందు తీర్మానం కాగలదు.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //
వాయిదా తేదీ: 04-08-2025
అద్దంకి
తేది : 28-07-2025 ఇట్లు

వెలగపూడి సుబ్రహ్మణ్యం B.A.,B.L.,
వాదులు తరుపు న్యాయవాది
అద్దంకి, బాపట్ల జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 88/2025

సెంకులా కాశి రావు .. వాది
వర్సస్
పాలూరి వంశి కృష్ణ .. ప్రతివాది

టు,
ప్రతివాది చిరునామా
(ప్రతివాది) పోలూరి వంశి కృష్ణ
తండ్రి పోలూరి పెద్ద వీరయ్య,
వయసు సుమారు 43 సంవత్సరాలు,
హిందూ, ఆర్మీ,
నివాసం ముండ్లపాడు మెయిన్ రోడ్,
ముండ్లపాడు గ్రామం మరియు పోస్ట్,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది దావా ప్లైంటు పరిహారం రాగోరి మీ పై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పైకోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 1వ తేదీ ఆగస్టు నెల 2025 సం: లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేని చో మీ పరోక్షమునందు దావా విమర్శించి తీర్మానించ బడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గిద్దలూరు
తేదీ : 28-07-2025 ఇట్లు

శ్రీ షేక్ యాసిన్ బాషా,
వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. 9346513649

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 370/2024

గోపిరెడ్డి చంద్రశేఖరరెడ్డి .. వాది
యెదరి
గుమ్మా పులిరాజు .. ప్రతివాది

To
ప్రతివాది చిరునామా
గుమ్మా పులిరాజు తండ్రి పుల్లయ్య,
అక్కపల్లి గ్రామం, రాచర్ల మండలం,
ప్రకాశం జిల్లా

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 01-08-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ:01-08-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీవకీలు గారి ద్వారా గాని పైకోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 01-08-2025

ఇట్లు
కాకునూరి హిమశేఖర్ రెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 131/2024

దోనపాటి వెంకటేశ్వర రెడ్డి ..వాది
యెదరి
మాదరి సువర్ణమ్మ మరియు ఇతరులు..ప్రతివాదులు

To
2నుండి 5వ ప్రతివాదులు
మాదరి సత్య రాజు తండ్రి లేట్ దేవదానం**(D2)**
మాదరి ప్రసాద్ తండ్రి లేట్ దేవదానం**(D3)**
మాదరి రాజు తండ్రి లేట్ దేవదానం**(D4)**
మాదరి ఇందిర తండ్రి లేట్ దేవదానం**(D5)**
ప్రతివాదులందరి చిరునామా కాలువపల్లి గ్రామం,
రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 01-08-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 01-08-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 01-08-2025 ఇట్లు

కాకునూరి హిమశేఖర్ రెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ రేపల్లె సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P.10/2025
in
O.S. No. 1334/2019

బిట్వీన్
గోకనకోండ ఆనంద్ రతన్ ....డి.హెచ్.ఆర్.
మరియు
గోకనకోండ పౌల్ జన్నీఫర్ .... జె.డి.ఆర్.

టు,
గోకనకోండ పౌల్ జన్నీఫర్
భర్త సుజ్ఞానసింహ
డి.నెం. 11-5-75/2, 10వ వార్డు
రేపల్లె, బాపట్ల జిల్లా.

పై తెలిపిన ఇ.పి. పిటీషనులో మీరు జె.డి.ఆర్ అయివున్నారు. కోర్టు వారు పలు పర్యాయములు మీకు నోటీసులు పంపినన్నూ, మీకు చేరనందున, మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు తేది. 11-08-2025 కి వాయిదా వేసియున్నారు. సదరు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం 11-08-2025న ఉదయం గం.10.30లకు మీరు గాని, మీ తరపున లాయరు గారి ద్వారా గాని కోర్టులో హాజరుకావలసి యున్నది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //
వాయిదా 11-08-2025

ఇట్లు,
దారం సాంబశివరావు,
న్యాయవాది
రేపల్లె, బాపట్ల జిల్లా.
సెల్: 9347379732

అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యం: కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తల్లికి వందనం పథకానికి సంబంధించి గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. అభివృద్ధి సంబంధిత కార్యక్రమాలపై సోమవారం ఆమె ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తల్లికి వందనం పథకంలో ఈ-కేవైసీలను మంగళవా రం సాయంత్రంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. హౌసింగ్ పథకంలో ప్రతివారం స్పష్టమైన పురోగతి ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పలు మండలాలలో ఏఈఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఇళ్ల నిర్మాణ పురోగతిపై ఇది ప్రభావం చూపుతున్నదని హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్ ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తెచ్చారు.

పి-4 పథకంలో మార్గదర్శకులను త్వరగా గుర్తించాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే గుర్తించిన జాబితాలో అర్హులకు స్థానం లేనట్లయితే అలాంటి వారిని కూడా గుర్తించేందుకు గ్రామ సభలను త్వరగా నిర్వహించాల న్నారు. పల్లె పండుగ-2లో భాగంగా ప్రభుత్వం మన జిల్లాకు 1458 క్యాటిల్ షెడ్స్‌ను లక్ష్యంగా నిర్దేశించినందున వీటికి త్వరగా అనుమతులు తీసుకుని నిర్మాణ పనులు చేపట్టేలా దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ బి.చిన ఓబులేసు, జడ్పీ సీఈవో బి.చిరంజీవి, డ్వామా పీడీ జి.జోసఫ్ కుమార్, డిఎంహెచ్ఓ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, సిపిఓ స్వరూప రాణి పాల్గొన్నారు.

నారాయణస్వామి ఆలయ ఆదాయం రూ1.64 లక్షలు

ప్రజాశక్తి- సీఎస్‌పురం రూరల్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి ఆదివారం రూ.1,64,936 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో గిరిరాజు నరసింహ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారి దర్శనం టికెట్లు అమ్మకం ద్వారా రూ.64,590, స్వామివారి లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా రూ.22,310, స్వామివారి ఆలయం వద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్నదాన పథకం నిర్వహణకు దాతలు ఇచ్చిన విరాళాలు రూ.50,456, పంచామృత అభిషేకము నిర్వహణకు రూ.27,580 వచ్చినట్లు చెప్పారు.

వైసీపీ కార్యకర్త మృతికి సంతాపం

ప్రజాశక్తి- సీఎస్‌పురం రూరల్ : మండలంలోని తిమ్మరాజుపల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త కందెర రవితేజ (32) అనారోగ్యం కారణంగా ఆదివారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైసిపి కనిగిరి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి మంజు భార్గవి సోమవారం రవితేజ మృతదేహానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో దద్దాల నా రాయణ యాదవ్ తల్లితండ్రులు దద్దాల పెద్ద మాలకొండయ్య, లక్ష్మమ్మ, పెదరాజుపాలెం సర్పంచ్ పందిళ్ల నాగమణి, ఈర్ల శ్రీను, తోక బ్రహ్మయ్య పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్), సత్తెనపల్లి.
ఓ.యస్. నెం. 459/2024

బిట్వీన్ :
పులి శ్రీహర్ష ....వాది
మరియు
గొరికపూడి వినయ్‌బాబు ... ప్రతివాది

పై నెంబరు దావాలో వాది ప్రామిసరీ నోటు తాలూకు రావలసిన పైకము వసూలు నిమిత్తం పై దావా దాఖలు చేయగా మీకు దావా సమన్లు జారీ అగు నిమిత్తం ది. 13-8-2025న పై కోర్టులో వాయిదా వున్నది. పై దావాలో మీకు ఎటువంటి ఆక్షేపణలు వున్న యెడల ది. 13-8-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు మీరుగానీ మీ తరపు అడ్వకేటుగారు గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేనిచో పై దావాలో మీ పరోక్షమున తీర్మానం జరుగునని తెలియజేయటమైనది.

వాయిదాతేది : 13-8-2025

ఎస్.కె.జాని ఖాజావలి
అడ్వకేట్, సత్తెనపల్లి.

ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-కొత్తపట్నం

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఒంగోలు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ లీనా వారి సిబ్బందితో కలిసి కొత్తపట్నం మండలంలో సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా సిఐ లీనా మాట్లాడుతూ మద్యం గొలుసు దుకాణాలు గురించి తనిఖీలు నిర్వహించామని, ఎటువంటి మద్యం గొలుసు దుకాణాలు అక్కడ లేవ ని చెప్పారు. ఎక్కడైనా అనధికార మద్యం నిల్వలు గానీ, విక్రయాలు గానీ జరుగుతున్నట్లైతే సమాచారం ఇస్తే సదరు వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటివరకు అనధికార మద్యం విక్రయిస్తున్న వారిపై 19 కేసులు నమోదు చేసి నిందితులను అరెస్టు చేశామన్నారు. బహిరంగంగా మద్యం సేవించే నలుగురిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPETDISPUTE NO.34/2025

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.P.RAMBABU AND OTHERS ...OPPONENTS

TO
OPPONENT NO.6 MR.MOHAMMAD SALEEM, S/O.MD.ABDUL SAMMAD, W/AS.SR.ASST., MANDAL PRAJA PARISHAD, RACHERLA (P&M), PRAKASAM DIST. R/O.D.NO.7-15A-1, HARIJANA GIRIJANA STREET, NEW FIRE STATION, CUMBUM (M), PRAKASAM DIST.

Please take notice that the above dispute is filed against Opponent No.6 of you and 5 others for recovery of Rs.6,23,080/- (Rupees SIX LAKHS TWENTY THREE THOUSAND AND EIGHTY ONLY) and the same is posted to 02-08-2025 for the appearance of you i.e., Opponent No.6 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET DISPUTE NO.31/2025

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.CH.SRINIVASA RAO AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.1 MR. CHENNU SRINIVASA RAO, S/O.CH.KANAKA RAO, OCC:BUSINESS, R/O.D.NO.6-10-22/3, MASID STREET, 21ST WARD, REPALLE.
OPPONENT NO.3. MR.VATUPALLI SAI RAM, S/O.V.BALA KOTAIAH, CONSTABLE, R/O.D.NO.4-317, NAKSHATRA NAGAR, KOTHAPALEM (P), NIZAMPATNAM (M), BAPATLA DIST.
OPPONENT NO.4. MR.CHIPPALA RAGHU RAJU, S/O.CH.SASTRULU, OCC:PROP.M/S.SIG SEA FOODS, LAKSHMI TALKIES ROAD, REPALLE.

Please take notice that the above dispute is filed against Opponent Nos.1,3 and 4 of you and 1 others for recovery of Rs.34,498/- (Rupees THIRTY FOUR THOUSAND FOUR HUNDRED AND NINETY EIGHT ONLY) and the same is posted to 02-08-2025 for the appearance of you i.e., Opponent Nos.1,3 and 4 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE CUM ADDITIONAL ASSISTANT SESSIONS JUDGE: SANGA REDDY DISTRICT AT: SANGA REDDY
O.S.NO 109 OF 2025

Between:
K.VIJAYA KUMAR REDDY, S/o. K. Seetha Rami Reddy, Aged: 44 years, Occ: Pvt. Employee, R/o. Plot No.806, Pragathi Nagar, Kukatpally, Hyderabad-500072 **...Plaintiff**
AND
A.V.Ramana Rao & 3 Others **...Defendants**

TO
Defendant no. 2) P.Lakshmi Sudha, W/o. P.Srinivasa Rao, Aged: 41 years, Occ: House wife, R/o. H.No.35-3-69 (33/4), Sanjay Gandhi Colony, Ongole, Prakasham District

NOTICE

Please take notice that, the plaintiff in O.S. No. 109 Of 2025, on the file of the Additional Senior Civil Judge CUM Additional Assistant Sessions Judge, Sanga Reddy District At: Sanga Reddy, filed a suit for Declaration of Title and Perpetual Injunction and Declaration to Declare the Alleged Registered Sale deed bearing document no. 9994/2009, dated 06-11-2009, alleged Registered Sale deed bearing document no. 7392/2009, dated 21-08-2009, alleged registered Sale Deed bearing document no. 5322/2009, dated 02-07-2009, are null and void and not binding on the plaintiff against you & other defendants, wherein the Hon'ble Court was pleased to Ordered publication to serve the notice to you and the same is posted to 04-08-2025 at 10.30 AM, for your appearance as such make it convenient to appear before the Hon'ble court and if you fail to appear before the Hon'ble court the matter will be decided on merits. Hence the Notice

(By order of the Court)

M/s. C.JAYAPAL REDDY,
M. VISHNU VARDHAN REDDY &
P.MAHENDER REDDY,
Advocates
O/o. Shop no. 6&7, Mamatha Estates, Allwyn colony, Miyapur, Hyderabad-49
Mobile: 9848444871

కోర్టు వారి ఉత్తర్వు మేరకు పత్రికా ప్రకటన
ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు,ఒంగోలులో
I.A No. 2102/2024
D.O.P No. 10/2022

Between
గండి సుందరమ్మ .....పిటిషనరు
And
గండి పెద్దన్న మరియు మరొకరు ...రెస్పాండెంట్లు

To
R1) గండి పెద్దన్న S/o గంగయ్య, వయస్సు 46, మేస్త్రి, R/o భగవాన్ రాజుపాలెం గ్రామం, జనకవరం, పంగులూరు మండలం.ప్రకాశం జిల్లా.
R2) గండి శృతిమణి W/o పెద్దన్న, వయస్సు 38, గృహిణి, R/o భగవాన్ రాజుపాలెం గ్రామం, జనకవరం పంగులూరు మండలం.ప్రకాశం జిల్లా.

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పై పిటిషనులో రెస్పాండెంట్లు అయిన మీకు పిటిషను నోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ జారీ కానందున మీకు నోటీసు మరియు మీ హాజరు నిమిత్తమై పై కోర్టు వారు తే. 01-08-2025దికి పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు కొరకు ఆర్డరు వేసియున్నారు. కావున తే.01-08-2025 దిన మీరు స్వయంగా గాని మీ న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టులో హాజరుపడి పై పిటిషను విషయమై మీ ఆక్షేపణలు ఉన్నయడల తెలియజేసుకొనగలరు. లేనియడల కోర్టువారు పైపిటిషనును మీ పరోక్షములో విచారించి తీర్మానము చేయుదురని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

వాయిదా తేది- 01.08.2025
ఉదయం 10.30 గంటలకు. ఇట్లు

విరిగినేని నరసింహారావు
జాజుల మాధురి,
కొమ్మాలపాటి ప్రమీలారాణి,
Ch. బాబురావు,
P. వెంగళరావు, S. మమత,
పిటిషనరు తరపు న్యాయవాదులు,
ఒంగోలు.
Ph: 9440077226

కోర్టు వారి ఉత్తర్వు మేరకు పత్రికా ప్రకటన
ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు,ఒంగోలులో
I.A No. 2103/2024
D.O.P No. 10/2022

Between
గండి సుందరమ్మ .....పిటిషనరు
And
గండి పెద్దన్న మరియు మరొకరు ...రెస్పాండెంట్లు

To
R1) గండి పెద్దన్న S/o గంగయ్య, వయస్సు 46, మేస్త్రి,R/o భగవాన్ రాజుపాలెం గ్రామం, జనకవరం పంగులూరు మండలం.ప్రకాశం జిల్లా.
R2).గండి శృతిమణి W/o పెద్దన్న, వయస్సు 38, గృహిణి, R/o భగవాన్ రాజుపాలెం గ్రామం, జనకవరం పంగులూరు మండలం,ప్రకాశం జిల్లా.

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పై పిటిషనులో రెస్పాండెంట్లు అయిన మీకు పిటిషను నోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ జారీ కానందున మీకు నోటీసు మరియు మీ హాజరు నిమిత్తమై పై కోర్టు వారు తే.01-08-2025దికి పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు కొరకు ఆర్డరు వేసియున్నారు. కావున తే.01.08.2025 దిన మీరు స్వయంగా గాని మీన్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టులో హాజరుపడి పైపిటిషను విషయమై మీ ఆక్షేపణలు ఉన్నయడల తెలియజేసుకొనగలరు. లేనియడల కోర్టు వారు పై పిటిషనును మీ పరోక్షములో విచారించి తీర్మానము చేయుదురని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

వాయిదా తేది- 01.08.2025
ఉదయం 10.30 గంటలకు. ఇట్లు

విరిగినేని నరసింహారావు
జాజుల మాధురి,
కొమ్మాలపాటి ప్రమీలారాణి,
Ch. బాబురావు,
P. వెంగళరావు, S. మమత,
పిటిషనరు తరపు న్యాయవాదులు,
ఒంగోలు.
Ph: 9440077226

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),
విజయవాడ, లొకేటెడ్: 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(Rule 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు **1. శ్రీ టంగుటూరి వెంకట సుబ్రహ్మణ్య శర్మ,** తండ్రి: శివ కాళిదాస్, 1-2-8, సీతారాంపురం, నాగపడగల గుడి, ఒంగోలు, ప్రకాశం జిల్లా 523001. **2. శ్రీమతి వేమూరి నాగ జ్యోతిర్మయి,** భర్త: టంగుటూరి వెంకట సుబ్రహ్మణ్య శర్మ, 1-2-8, సీతారాంపురం, నాగపడగల గుడి, ఒంగోలు, ప్రకాశం జిల్లా 523001 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 51,54,937.30 (అక్షరాలా యాభై ఒక్క లక్షల యాభై నాలుగు వేల తొమ్మిది వందల ముప్పై ఏడు రూపాయల ముప్పై పైసలు మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 29.01.2024**న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **తేదీ. 24-07-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 51,54,937.30 (అక్షరాలా యాభై ఒక్క లక్షల యాభై నాలుగు వేల తొమ్మిది వందల ముప్పై ఏడు రూపాయల ముప్పై పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్-రిజిస్ట్రీ, ఒంగోలు మున్సిపాలిటీ ప్రాంతం, సుజాత నగర్, వి.ఐ.పి రోడ్డుకు దక్షిణం వైపున, ఉపవిభజన తర్వాత సర్వే నెం. 279, 279/1 & 279/2, సర్వే నెం. 279/2బి, డి.నెం. 8-214, మొత్తం విస్తీర్ణం 257.50 చదరపు గజాలలో గల చల్లా ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌లోని నివాస ఫ్లాట్ నెం. జి-2 (డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్) యొక్క అవిభక్త వాటా 25.75 చదరపు గజాలు (ఫ్లాట్ విస్తీర్ణం 1234 చదరపు అడుగులు మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 100 చదరపు అడుగుల కార్ పార్కింగ్‌తో కలిపి), కారిడార్, మెట్లు, కామన్ ఏరియా, మరియు అన్ని ఇతర సౌలభ్య హక్కులతో సహా శ్రీ టంగుటూరి వెంకట సుబ్రహ్మణ్య శర్మ, తండ్రి: శివ కాళిదాస్ గారికి చెందినది. **షెడ్యూల్-ఎ (అపార్ట్‌మెంట్ హద్దులు): తూర్పు:** వట్టిగుంట సుధాకర్ రెడ్డి గారి ఆస్తి, **దక్షిణం:** ప్లాట్ నెం. 46 యొక్క స్థలం, **పడమర:** మెడపి గురు బ్రహ్మాచారి గారి ఇల్లు, **ఉత్తరం:** 30 అడుగుల రోడ్డు, **షెడ్యూల్-బి (ఫ్లాట్ హద్దులు) తూర్పు:** కారిడార్, **దక్షిణం:** ఖాళీ స్థలం, **పడమర:** ఖాళీ స్థలం, ఉత్తరం: కారిడార్.

తేది: 24-07-2025
ప్రదేశము: విజయవాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కార్మిక నేత నాగేశ్వరరావుకు ఘన నివాళి

◆ జయంతిపేటలో ఘనంగా సంతాప సభ ◆ హాజరైన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి రమాదేవి



మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి రమాదేవి

ప్రజాశక్తి - చీరాల

సిఐటియు మాజీ పట్టణ అధ్యక్షులు, కార్మిక ఉద్యమ నేత కామ్రేడ్ దేవతోటి నాగేశ్వరరావు సంతాప సభ పట్టణంలోని జయంతిపేటలో ఐఎల్టీడి ఫెడరేషన్ నాయకులు గోసాల సుధాకర్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. కార్మిక సంఘాల నాయకులు, సిపిఎం నేతలు, బంధువులు, స్నేహితులు, అనుచరులు నాగేశ్వరరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి రమాదేవి మాట్లాడుతూ కామ్రేడ్ దేవతోటి నాగేశ్వరరావు సిపిఎంలో దీర్ఘకాలం నిబద్ధతతో పనిచేశారని అన్నారు. ఆయన అకాల మరణం చాలా బాధాకరమని అన్నారు. ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేసారని గుర్తు చేశారు.కార్మిక రంగంలో సిఐటియు అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. కెవిపిఎస్ నాయకునిగా అనేక సామాజిక అంశాలపై పనిచేశారని అన్నారు. అక్షర ప్రకాశం కళా బృందంలో కళాకారుడిగా, సిఐటియు అధ్యక్షులుగా సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయన సతీమణి మహిళా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని సిపిఎం ద్వారా పేద ప్రజలకు సేవచేశారని కొనియాడారు. కామ్రేడ్ నాగేశ్వరరావు మరణం కార్మిక వర్గానికి తీరని లోటని అన్నారు. కార్మిక ఐక్య పోరాటాలు కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు పి కొండయ్య మాట్లాడుతూ నాగేశ్వరరావు సిపిఎం విధానాల పట్ల నిబద్ధతతో పనిచేశారని అన్నారు. ఏనాడూ సిపిఎం సూచనలు విభేదించలేదని అన్నారు. అసంఘటిత కార్మికుల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ గత 20ఏళ్లుగా నాగేశ్వరరావుతో తనకున్న అనుబంధం గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా నాయకులు బత్తుల సామేలు, సిపిఎం కార్యదర్శి ఎన్ బాబురావు, కెవిపిఎస్ నాయకులు ఎల్ జయరాజు, ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు బి శ్రీనివాసరావు, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి దేవతోటి సుందరరావు, ఐఎల్టీడి కార్మిక నేత కోండ్రు యోహాను, కార్మిక ఉద్యమ గాయకులు రాజా, రమేష్, కిరణ్ పాటల ద్వారా నాగేశ్వరరావు సేవలను గుర్తు చేస్తూ నివాళి అర్పించారు.



కామ్రేడ్ నాగేశ్వరరావుకు నివాళులర్పిస్తున్న నాయకులు



మొక్కలు నాటుతున్న ఎంఎల్ఎ ఆనందబాబు

ఆయిల్‌ఫాం మెగా ప్లాంటేషన్

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని కిష్కిందపాలెంలో ఉద్యాన శాఖ, అజంతా సోయా లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్‌ను శాసన సభ్యులు నక్క ఆనందబాబు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో అధికారులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి - వేమూరు



చెక్కు అందజేస్తున్న ఆనందబాబు

చుండూరు మండలం పెనుగుదురుపాడుకు చెందిన ముగ్గురు, చిన్నగాదెలవర్రుకు చెందిన మిండాల సీతారామయ్య అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకున్నారు. చికిత్స కోసమైన ఖర్చులను శాసన సభ్యులు నక్కా ఆనందబాబు సిఎంఆర్ఎఫ్ కార్యాలయానికి సిఫారు చేశారు. దీంతో సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన నిధులు యలవర్తి రవికిషోర్‌కు రూ.32,500, అడపా శ్రీనివాసరావుకు రూ.22వేలు, పాలపర్తి సుజాతకు రూ.20వేలు, మిండాల సీతారామయ్యకు రూ.27,341 విలువైన చెక్కులను శాసన సభ్యులు ఆనందబాబు అందజేశారు.



ధర్నా చేస్తున్న మల్లికార్జునరావు కుటుంబ సభ్యులు

గ్రానైట్ ఫ్యాక్టరీని కబ్జా చేస్తున్నారని ధర్నా

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

తమ గ్రానైట్ ఫ్యాక్టరీని అద్దెకు తీసుకుని, అద్దె చెల్లించకుండా రూ.6కోట్ల విలువైన కంపెనీని రూ.2కోట్లకు ఇవ్వాలని, లేకపోతే నీ సంగతి చూస్తానంటూ ఎమ్మెల్సీ, రిటైర్డ్ డిఐజి చంద్రగిరి ఏసురత్నం తమను బెదిరిస్తున్నాడని సంతమాగులూరుకు చెందిన వేముల మల్లికార్జున కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. వైసిపికి చెందిన ఎమ్మెల్సీ, రిటైర్డ్ డిఐజి ఏసురత్నం నుంచి తమ గ్రానైట్ ఫ్యాక్టరీ తమకు ఇప్పించాలని కోరారు. లేదంటే ఆత్మహత్య శరణ్యం అంటూ కలెక్టరేట్ ఎదుట మల్లికార్జున తన కుటుంబసభ్యులతో ధర్నా చేశారు. భాధితుని కథనం ప్రకారం సంతమాగులూరుకు చెందిన మల్లికార్జునకు రెండు గ్రానైట్ కంపెనీలు ఉన్నాయి. వీటిని 2022 అక్టోబరులో ఎమ్మెల్సీ, మాజీ డిఐజి చంద్రగిరి ఏసురత్నంకు లీజుకి ఇచ్చారు. అయితే అప్పటి నుంచి నేటి వరకు అద్దె చెల్లించకపోవడంతో రూ.కోటికిపైగా అద్దె, రూ.16 లక్షల విద్యుత్ బిల్లు బకాయి ఉంది. తనకు రావసిన అద్దె అడుగుతుంటే కంపెనీలు తనకి ఇచ్చేయమంటున్నారని, లేదంటే తాను రిటైర్డు అయినా తమ తమ్ముడు సిఐ, నీ సంగతి చూస్తా అంటూ బెదిరిస్తున్నాడని తెలిపారు. ఈవిషయమై గత ప్రభుత్వ హయాంలో అప్పటి జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేస్తే న్యాయం జరగలేదని, కనీసం కూటమి ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం జరుగుతుందనే ఆశతో వచ్చామన్నారు. ఆర్థిక ఇబ్బందులతో తన భార్య చనిపోయిందని, తన పిల్లలకు, తనకు న్యాయం చేయాలని బాధితుడు తన కుటుంబ సభ్యులతో ధర్నా చేశారు అనంతరం ఎస్పీ తుషార్ డూడీని కలిసి వినతిపత్రం అందజేసి తన సమస్య వివరించారు.

దత్తత కుటుంబాల జీవనోపాధికి చేయూత

ముగ్గురు యువకులకు లెర్నింగ్ లైసెన్సులు అందజేసిన కలెక్టర్ జె వెంకటమురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

కలెక్టర్ జె వెంకట మురళి దత్తత తీసుకున్న చెరుకుపల్లి మండలం తూర్పుపాలెంకు చెందిన ముగ్గురు యువకులు కోనేటి నరసింహారావు, కోనేటి చింతయ్య, ఉప్పు లక్ష్మయ్య కుటుంబాల జీవనోపాధికి ఆయన చేయూత నిచ్చారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం తనను కలసిన యువకులకు 'పి 4' కార్యక్రమం కింద యువకుల భవిష్యత్‌కు బాసటగా నిలిచారు. ఆ యువకులు ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగించేందుకు లెర్నర్ లైసెన్సులు అందజేశారు. లైసెన్సులతో పాటు ఆటోలు కొనుగోలు చేసుకోవడానికి ఒక్కొక్కరికి రూ.65 వేల ఆర్థిక సహాయం ప్రకటించారు. మిగిలిన మొత్తానికి బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరయ్యేలా సంబంధిత శాఖలతో చర్చించారు. పేద కుటుంబాల జీవనోపాధికి మానవీయత ప్రదర్శించిన కలెక్టర్‌కు యువకుల కుటుంబాలు కతజ్ఞతలు తెలిపారు.



యువకులకు లెర్నింగ్ లైసెన్సులు అందజేస్తున్న కలెక్టర్



మాట్లాడుతున్న సిపిఎం నేత తలపనేని రామారావు

స్మార్ట్ మీటర్లు తక్షణమే ఆపాలి

ప్రజాశక్తి - పంగులూరు

విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు తక్షణమే ఆపాలని సిపిఎం మండల కార్యదర్శి తలపనేని రామారావు కోరారు. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు వినియోగంలోకి వస్తే ప్రజలపై విపరీతమైన భారాలు పడతాయని చెప్పారు. ప్రస్తుతం విజయనగరం జిల్లాలో ఆ మీటర్లు వినియోగంలో ఉన్నాయని, అక్కడ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రస్తుతం ఉన్న మీటర్లకు స్మార్ట్ మీటర్లకు చాలా తేడా ఉందని చెప్పారు. స్మార్ట్ మీటరు రూ.13 వేలు అవుతుందని, ఆ డబ్బును నెలవారి బిల్లులో వేస్తారని చెప్పారు. ఇప్పుడు వచ్చే విద్యుత్ బిల్లుకు స్మార్ట్ మీటర్ బిగించిన తర్వాత వచ్చే బిల్లుకు తేడా ఉంటుందని చెప్పారు. సెల్ ఫోన్ రీఛార్జ్ చేసే విధంగా విద్యుత్ మీటర్ కూడా ముందుగానే చెల్లించాలని అన్నారు. ప్రజలంతా దీన్ని వ్యతిరేకించాలని కోరారు. స్మార్ట్ మీటర్లు బిగించకుండా ప్రతిఘటించాలని కోరారు. ఆగస్టు 5న స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేపడుతున్నామని చెప్పారు. సిపిఎం నాయకులు గుడిపాటి మల్లారెడ్డి, తలపునేని సుబ్బారావు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేయాలని, సంపూర్ణ ఆరోగ్యం తోనే చక్కగా జీవించవచ్చని కలెక్టర్ జెవి మురళి అన్నారు. కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖలో భాగమైన క్షయ వ్యాధి నివారణ శాఖ ఆధ్వర్యంలో కందిపప్పు, రాగి పిండి, గోధుమ పిండి, వంట నూనె, 30కోడి గుడ్లు, తెల్లసెనగలు, వేరుశనగ పప్పు కిలోచొప్పున, మినప్పప్పు, కేజీ పెసర పప్పు, బెల్లం అరకేజీ చొప్పున, ప్రోటీన్ పౌడర్‌తో కూడిన 11 రకాల పౌష్టికాహార పదార్థాల కిట్లను క్షయ వ్యాధి గ్రస్తులకు సోమవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1,056 మంది టిబి వ్యాధిగ్రస్తులు చికిత్స పొందుతున్నారని తెలిపారు. వారందరికీ కలెక్టర్ రిలీఫ్ ఫండ్ నుంచి రెండు నెలలకి సరిపడు పౌష్టికాహార కిట్లు నెలకి ఒకటి చొప్పున అందిస్తున్నట్లు చెప్పారు. పౌష్టికాహారంతో పాటు క్రమం తప్పకుండా మందులు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని తెలిపారు. అధికారులు, వైద్యాధికారులు, మహిళా సంఘాలు క్షయ మిత్రలుగా చేరి టిబి వ్యాధిగ్రస్తులకు ఆరు నెలలకు రూ.4,200 విలువైన పౌష్టికాహార కిట్లు అందజేసేందుకు దత్తత తీసుకోవాలని సూచించారు. డిఎం అండ్ హెచ్‌వో డాక్టర్ ఎస్ విజయమ్మ, డిస్టిక్ లెప్రసీ టిబి, ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ షేక్ మొహమ్మద్ సాదిక్, జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమ సిబ్బంది పాల్గొన్నారు.



పౌష్టికాహార కిట్స్ అందజేస్తున్న కలెక్టర్ వెంకట మురళి

రిటైర్డు హెచ్‌ఎం 'చెన్నుపల్లి బసవయ్య'కు డాక్టరేట్

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని మక్కెన వారిపాలెంకు చెందిన బ్రహ్మశ్రీ డాక్టర్ చెన్నుపల్లి బసవయ్య రిటైర్డు ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంగా ఉద్యోగ విరమణ చేసి ఎస్‌విఎస్ అనే చారిటబుల్ ట్రస్టు స్థాపించి సామాజిక సేవాలో తన వంతు కృషి చేసినందుకు గాను, తెలుగు సాంస్కృతిక సాహితీ ట్రస్టు ఈనెల 27న కర్ణాటకలోని బెంగళూరు నగరంలో డాక్టరేట్ అవార్డు ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం బల్లికురవ మండల అధ్యక్షులు గుంటుపల్లి రామకృష్ణ, సింగరకొండ ప్రసన్నాంజనేయ విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రం అధ్యక్షులు, ఆయన మిత్రులు, బంధువులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.



డాక్టరేట్ అందుకుంటున్న చెన్నుపల్లి బసవయ్య



కరపత్రాలు పంచుతున్న టిడిపి నాయకులు

అభివృద్ధి, సంక్షేమం టిడిపి లక్ష్యం

ప్రజాశక్తి - కనిగిరి

మండలంలోని యేరువారిపల్లి పంచాయతీ హాజీస్‌పురంలో 'సూపరిపాలన తొలి అడుగు' కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఏడాదిలో గ్రామంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమం వివరిస్తూ కరపత్రాలు పంచారు. టిడిపి క్లస్టర్ ఇంచార్జి బాలు ఓబుళరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ డీకాల పెదన్న, వెంకరెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, శ్రీనివాసులు, కమతం వెంగటేశ్వరరెడ్డి, రిటైర్డు ఎంఇఒ వీరంరెడ్డి నాగిరెడ్డి, తెలుగు యువత నాయకులు షేక్ బాల ఈశ్వరయ్య, బిజ్జం వెంకటేశ్వర్లు, కె మాధవ, కె ఆదాం, ఫీల్డు అసిస్టెంట్ దమ్ము రవికిరణ్, సిహెచ్ బాల కోటేష్, పొంకం మల్లికార్జున, శివారెడ్డి, డీకాల బుజ్జి, గోవిందరావు, ముంగమూరి కొండలరావు, కాసుల సుబయ్య పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్‌లో సిఐ తనిఖీ

ప్రజాశక్తి- పొన్నలూరు : పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని కొండపి సిఐ సోమశేఖర్ తెలిపారు. కొండపి పోలీస్ స్టేషన్‌ను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది పనితీరును, పోలీస్ స్టేషన్ ఆవరణ, పరిసరాలను పరిశీలి ంచారు. ఫిర్యాదుల దారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వారితో మర్యాదగా నడుచుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. రాత్రి వేళలో పోలీసు పెట్రోలింగ్ మమ్మరం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనూక్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

జీవో 862 రద్దు చేయాలి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ : పుట్టపర్తి సత్యసాయి శత జయంతి ఉత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా నిర్వహించడం తగదని, అందుకు సంబంధించిన జీవోను తక్షణమే ఉపసంహరించు కోవాలని హేతువాద మహాసభ డిమాండ్ చేసింది. ఒంగోలు ప్రకాశం భవన్ వద్ద హేతువాద సంఘం, పౌరసమాజ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నార్నె వెంకటసుబ్బయ్య సత్యసాయిబాబా శతజయంతిని పండుగగా జరపాలని ప్రభుత్వం జారీ చేసిన వివాదాస్పద జీవో నంబరు 862 ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య సిద్ధాంతాలను విస్మరించి రాందేవ్ బాబాకు భారీ భూసంస్థలను కేటాయించడాన్ని వ్యతిరేకించారు. అనైతిక కార్యకలాపాలకు పాల్పడ్డ సత్యసాయిబాబాను పూజ్యుడిగా మార్చి ఆయన పుట్టిన రోజును ప్రభుత్వ పండుగగా ప్రకటించడం సెక్యులర్ విలువలను దెబ్బతీయడమేనని విమర్శించారు. అంతరం జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారీయాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పౌర సమాజం నాయకుడు గుమ్మళ్ల నరసింహారావు, హేతువాద సంఘం నాయకులు కాలేషా బేగ్, కృష్ణప్రియ పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-శింగరాయకొండ సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని శింగరాయకొండ సిఐ సిహెచ్.హజరత్తయ్య తెలిపారు. శింగరాయకొండ మండలం మూలగుంటపాడులోని శ్రీ విద్యానికేతన్ హైస్కూల్‌లో సైబర్ నేరాల నిర్మూలనపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గుడ్‌టచ్, బాడ్ టచ్ అవగాహన కల్పించారు. తెలియనిఫోన్ నెంబర్ నుంచి ఫోన్ చేసి బ్యాంకు వివరాలు అడుగుతారని అలాంటి ఫోన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులు సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన పెంచుకొని తమ తల్లి దండ్రులు, గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు. గంజాయి సేవించినా, విక్రయించినా నేరమని తెలిపారు. అలాంటి వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సైకం వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ ఎస్‌కె.సిరాజ్ , ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

14 ఏళ్ల నిరీక్షణకు తెర

కొండపి గ్రామ పంచాయతీకి ఎన్నికలకు నోటిఫికేషన్

ప్రజాశక్తి-కొండపి



కొండపి సచివాలయం

కొండపి పంచాయతీ ఎన్నికలకు 14 సంవత్సరాల నిరీక్షణ తర్వాత తెరడింది. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ నీలం సాహ్ని కొండపి పంచాయతీకి ఎన్నికల నోటిఫికేషన్ సోమవారం విడుదల చేసినట్లు ఎంపిడిఒ రామకష్ణ తెలిపారు.ఈనెల 30న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపారు అదే రోజు ఉదయం 10:30 గంటల నుంచి వచ్చేనెల ఒకటో తేదీ సాయంత్రం 5 గంటల వరకూ నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఆగస్టు 2న ఉదయం 8 గంటల నుంచి, మూడవ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ నామినేషన్ల పరిశీలన, 4వ తేదీ తిరస్కరణకు గురైన నామినేషన్ల జాబితా విడుదల, 5 తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకూ నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉంటుందన్నారు. మూడు గంటల తర్వాత బరిలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ఎన్నికలు అనివార్యమైతే 10వ తేదీ ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ పోలింగ్ నిర్వహిస్తారని తెలిపారు. రెండు గంటల నుంచి ఓట్లను లెక్కించి గెలిచిన అభ్యర్థిని ప్రకటిస్తారని తెలిపారు. రీపోలింగ్ అవసరమైతే 12వ తేదీ ఉదయం 7 గంటల నుంచి ఒంటిగంట వరకు నిర్వహిస్తారని తెలిపారు. రెండు గంటల తర్వాత ఓట్ల లెక్కింపును ప్రారంభించి గెలిచిన అభ్యర్థిని ప్రకటిస్తామని ఎంపిడిఒ తెలిపారు.

'స్వమిత్వ'ను సక్రమంగా అమలు చేయాలి

ప్రజాశక్తి-శింగరాయకొండ



శింగరాయకొండలో మాట్లాడుతున్న ఎంపిడిఒ కృష్ణారావు

స్వమిత్వ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని ఎంపిడిఒ జివి. కృష్ణారావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వమిత్వ పథకం అమలుపై బింగినపల్లి, కనుమళ్ల, శానంపూడి సోమరాజుపల్లి, మూలగుంటపాడు పంచాయతీల కార్యదర్శులకు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, విఆర్‌ఒలు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సర్వే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వి.మనోజ్, ఎం.రామహర్షిత, జి.సాయికుమార్, డిప్యూటీ ఎంపిడిఒ ఆర్.రమేష్‌బాబు, సర్వేయర్ కె.స్నేహ తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడు : గ్రామ పంచాయతీల్లో స్వమిత్వ పథకం సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని డిప్యూటీ ఎంపిడిఒ కొండపి రఘుబాబు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో స్వమిత్వ పథకం అమలుపై సోమవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘు బాబు మాట్లాడుతూ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ ఆదేశాల మేరకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా సర్వే చేసి ఖచ్చితమైన భూ రికార్డుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు కలిగి వున్న కుటుంబాలకు రికార్డు ఆఫ్ రైట్స్ తద్వారా గ్రామీణ భారత ఆర్థిక ప్రగతిని పెంపొందించడం ఈ పథకం లక్ష్యమని తెలిపారు. ప్రజలకు ఖచ్చితమైన ఆస్తి యాజమాన్య డేటాను అందించి ఆస్తి సంబంధిత వివాదాలను తగ్గించడం, గ్రామీణ ప్రాంతాలలో ఆస్తి పన్ను మదింపును సులభతరం చేయడం స్వమిత్వ పథకం లక్ష్యాలని వివరించారు. ఈ కార్యక్రమంలో స్వమిత్వఫేజ్– 2 గ్రామ పంచాయతీలుగా ఎంపికైన అన్నంగి, ఏడుగుండ్లపాడు, గార్లపాడు, కొలచనకోట, లింగంగుంట, మల్లవరం, పెదకొత్తపల్లి, రాచవారిపాలెం, ఇనమనమెళ్లూరు గ్రామ పంచా యతీల కార్యదర్శులు, ఇంజినీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు, సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ చట్ట పరిక్షణకు ఉద్యమించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు

ప్రజాశక్తి- చీమకుర్తి



మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకునేందుకు పేదలంతా ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. స్థానిక పంగులూరి కష్ణయ్య భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ సోమవారం నిర్వహించారు. సభకు ఎస్. ఆదినారాయణ, తన్నీరు సుజాత అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పేదరిక నిర్మూలన, వలసల నివారణ, గ్రామీణ ప్రాంతాలలో శాశ్వత ఆస్తుల నిర్మాణానికి దోహదపడే విధంగా ఉపాధి హామీ చట్టాన్ని యుపిఎ ప్రభుత్వం 2005లో తెచ్చినటుల తెలిపారు. ఈ చట్టం వచ్చాక గ్రామీణ ప్రజలలో జీవన ప్రమాణాలు కొంత మేర మెరుగయ్యాయన్నారు. కొనుగోలు శక్తి కూడా కొద్దిమేర పెరిగిందన్నారు. స్త్రీ పురుషులకు సమాన వేతనం, వందరోజుల పని గ్యారంటీ, పని కల్పించకపోతే నిరుద్యోగ భతి లాంటి అంశాలు ఈ చట్టంలో ఉన్నాయన్నారు. వందరోజుల పని రూ.100 రోజువారీ వేతనంతో ప్రారంభమై నేడు రూ.307కు చేరిందన్నారు. ఈ చట్టాన్ని పట్టణాలకు కూడా విస్తరించి నిధులు పెంచి ప్రజల కొనుగోలు శక్తికి దోహదపడాలని చూడాలని ఆర్థికవేత్తలు కోరుతుంటే కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గించి నిర్వీర్యం చేసే చర్యలకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు వారాలకు ఒకసారి వేతనాలు ఇవ్వాలని చట్టంలో ఉన్న 14 వారాలకు కూడా బిల్లులు చెల్లించలేన్నారు. తద్వారా కూలీలు పనికి దూరమయ్యేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రకతి వనరులను కార్పోరేట్ శక్తులకు అడ్డగోలుగా కట్టబెడుతున్నారని విమర్శించారు. ఫలితంగా సామాజిక న్యాయం కను మరుగవుతుందన్నారు.నేడు వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసి రైతులను, కూలీలను పంట పొలాలకు దూరం చేసి విదేశీ, స్వదేశీ పంపిణీలకు అప్పజెప్పే విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని విమర్శించారు.ఈ విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 12 ,13 తేదీల్లో కనిగిరిలో నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలలో ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నగదు బదిలీ పేరుతో ప్రజా పంపిణీ వ్యవస్థను బలహీన పరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. తొలుత సంఘం పతాకాన్ని వేమా కొండయ్య ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పల్లపల్లి ఆంజనేయులు, కెవిపిఎస్ మండల కార్యదర్శి టి.రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కంకణాల వెంకటేశ్వర్లు, గంగుల చెన్నకేశవులు, రావూరి వెంకట్రావు, కె.చలపతిరావు, భాస్కరరావు, యలమంద, వెంకట్రావు, నాగమణి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



విజయ్‌రాజ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల పరిధిలోని ఘడియపూడి గ్రామంలో రజకుల దేవర శ్రీ అంకమ్మ తల్లికొలుపులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎన్. విజయ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుడి నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన టిడిపి నాయకులు కావూరి విజయ్ రాజ్‌ను గ్రామస్తులు, ఎమ్మెల్యే విజయ్ కుమార్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, మండల సెక్రటరీ మందపల్లి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు, టిడిపి గ్రామ అధ్యక్షులు అన్నంనేని సుబ్బారావు, వడ్డీంపూడి శ్రీనివాసరావు, దుగ్గినెని నరసింహారావు, ముప్పా రవి, నవులూరి శివ కష్ణ, ప్రభాకర్ రెడ్డి, కుచ్చేటి రమేష్, కాలేషా,టి హనుమంతరావు, ప్రసాద్ పాల్గొన్నారు.



ధనజ్యోతి దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయురాలికి సన్మానం

ప్రజాశక్తి- కొత్తపట్నం

కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు ఎండ్లూరి ధనజ్యోతి ఉద్యోగ విరమణ సభ సోమవారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. శ్రీనివాసరావు అధ్యక్షతన ధనజ్యోతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన వారికి ఉద్యోగ విరమణ సహజమన్నారు. సన్మానగ్రహీత ఎండ్లూరి ధనజ్యోతి మాట్లాడుతూ తాను 398 రూపాయల జీతంతో ఉద్యోగంలో చేరినట్లు తెలిపారు. ఉపాధ్యాయ వత్తి అంటే తన ఇష్టమని తెలిపారు. అనంతరం ధన జ్యోతి దంపతులను ఉపాధ్యాయులు, బంధుమిత్రులు శాలువాలతో సన్మానించారు. . ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రెటరీ హరిబాబు, స్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ సాయి కిషోర్, విశ్రాంత ఉపాధ్యాయుడు చిరంజీవి, బంధు మిత్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-మద్దిపాడు

మద్దిపాడులోని శ్రీ నటరాజ కళాకేంద్రం 7వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నటరాజ పరిరక్షణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ 2018లో అప్పటి సర్పంచి, ప్రస్తుత టిడిపి మండల అధ్యక్షుడు యు.నాగేశ్వరరావు, ఉప సర్పంచి జి. నరసింహారావు ఆధ్వర్యంలో కళాకారుడు కె. సుబ్బారావు ద్వారా నటరాజ కళా కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. దీని పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా యు. నాగేశ్వరరావు, అధ్యక్షుడిగా కె.సుబ్బారావు, ఉపాధ్యక్షుడిగా జి.నరసింహారావు, ప్రధాన కార్యదర్శిగా డి.యలమంద, కోశాధికారిగా ఎన్.శివ, సభ్యులుగా నూనె లక్ష్మీ ప్రసన్నను ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం టిడిపి మండల అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డి.యలమంద, బి.సురేంద్రబాబు, విశ్రాంత ఉద్యోగులు సత్యనారాయణ, కనపర్తి సుబ్బారావు, వెంకటేశ్వర రావు, రాఘవరావు, కడియాల మోహన్‌రావు, కలాం, షరీఫ్, సుబ్బారావు, జి. కోటేశ్వరరావు, నాతాని వెంకటేశ్వర్లు, ఎస్‌కె. జాన్ పీరా, కటకం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



చేనేత వర్క్‌షెడ్డు చెక్కులు అందజేస్తున్న ఆనందబాబు

చేనేత కార్మికులకు చెక్కులు అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

చేనేత కార్మికుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు అన్నారు. మండలంలోని ఐలవరంలో భట్టిప్రోలు, అద్దెపల్లి, ఐలవరం చేనేత కార్మికులకు వర్క్‌షెడ్స్ చెక్కులను స్థానిక భద్రావతి సమేత భవనా ఋషి స్వామి పద్మశాలియ కల్యాణ మండపంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులు నేత పని కోసం నిర్మించుకున్న షెడ్లకు ప్రభుత్వం నుండి విడుదలైన నిధులు చెక్కుల రూపంలో అందజేశారు. మండలంలో 35 మందికి రూ.21 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వంగా సాంబిరెడ్డి, వేమూరు ఎఎంసి చైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, జడ్పిటిసి టి ఉదయ భాస్కరి, నాయకులు తూనుగుంట్ల సాయి బాబా, మాచర్ల నాగరాజు, చేనేత జౌళ శాఖ ఎడి వెంకట్రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నీలం నాగేంద్ర

'ఎస్సీ, ఎస్టీల సంక్షేమం ఎండమావే..'

ప్రజాశక్తి - చీరాల

దళిత, గిరిజన సంక్షేమాన్ని పక్కనపెట్టి, రిలీఫ్ నిధులు, సబ్సిడీ ఋణాలు విడుదల చేయకుండా కూటమి ప్రభుత్వం సంక్షేమాన్ని ఎండమావిగా మార్చిందని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆరోపించారు. దళిత మహాసభ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాల కార్పొరేషన్‌కు రూ.341 కోట్లు, ఇతర కార్పొరేషన్‌లకు వందల కోట్లు కేటాయించినప్పటికీ రూపాయి కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. కరేడు వంటి గ్రామాల్లో దళిత భూములు అదాని కంపెనీకి అప్పగించడం సుపరిపాలనా అని ప్రశ్నించారు. కరేడు, కనిగిరిలో ప్రైవేట్ సంస్థల కోసం భూములు లాక్కుంటూ దళిత గిరిజనుల స్మశానాలకూ స్థలం మంజూరు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల స్కాలర్షిప్‌లు అందకుండా దారి మళ్లించారని అన్నారు. బిసిలకు 50 ఏళ్ళకే సబ్సిడీ ఇస్తూ ఎస్సీ, ఎస్టీలకు మాత్రం 60 ఏళ్ళు షరతు పెట్టడం దారుణం అన్నారు. వృద్ధాప్య, వితంతు పెన్షన్లలో కొత్తపేర్లతో పాత లబ్ధిదారులకే పంపిణీ చేస్తున్నారని అన్నారు. 'తల్లికి వందనం వంటి పథకాలకు ఎస్సీ కార్పొరేషన్ నిధులు వినియోగించడం ఎలా సుపరిపాలన అవుతుందని ప్రశ్నించారు. దళితులపై దాడుల జరిగినా కేసులు నమోదు కాకపోవడం, బాధితులపై కౌంటర్ కేసులు వేయడం ఘోరమని అన్నారు. కార్యక్రమంలో దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మాచవరపు జూలియన్, మాల మహానాడు నాయకులు దారా అంజయ్య, గోసాల అశోక్ పాల్గొన్నారు.

గొర్రెలు చోరీ

ప్రజాశక్తి - పంగులూరు

పంగులూరు గ్రామంలోని పాలపర్తి కోటేశ్వరరావుకు చెందిన రెండు విత్తన పొట్టేళ్లు, 8గొర్రెలను దొంగలు తీసుకెళ్లినట్లు రేణింగవరం పోలీసు స్టేషన్‌లో ఆయన సోమవారం ఫిర్యాదు చేశారు. విత్తన పొట్టేళ్లు ఒక్కొక్కటి రూ.50 వేల ఖరీదు చేస్తాయని, గొర్రెలు ఒక్కొక్కటి రూ.20 వేల నుండి రూ.25 వేల విలువ చేస్తాయని తెలిపారు. విత్తన పొట్టేళ్లు, 8గొర్రెలు సుమారు రూ.2.75లక్షలు చేస్తాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఇంతకుముందు ఎప్పుడు ఇలాంటి దొంగతనాలు జరగలేదని, పొట్టేళ్లను దొంగతనం చేయటం ఇదే మొదటి సారని చెప్పారు. దొంగలను గుర్తించి కఠినంగా శిక్షించాలని, తనకు న్యాయం చేయాలని కోరారు.

అర్జీదారులకు శాశ్వత పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ప్రజల నుంచి అర్జీలు పునరావతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఎస్పీ తుషార్ డూడి పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోమవారం నిర్వహించారు. తమ సమస్యలు వెల్లబుచ్చుకోవడానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలని అన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలని అన్నారు. అర్జీలు మరల మరల పునరావతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ తుషార్ డూడి

చూపాలని ఆదేశించారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తితగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో 60 మంది అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో బాపట్ల, చీరాల, రేపల్లె డిఎస్పిలు రామాంజనేయులు, మోయిన్, శ్రీనివాసరావు, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డ్రోన్ డెవలప్‌మెంట్ యూజింగ్ ఎఐపై శిక్షణ

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీ బిటెక్ విద్యార్థులకు డ్రోన్ డెవలప్‌మెంట్ యూజింగ్ ఎఐపై వర్క్ షాపు సోమవారం ప్రారంభించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఆర్టిన్ స్మార్ట్, ఇపిఐటి రీసెర్చ్ ల్యాబ్స్ సంయుక్తంగా బిటెక్ ఇసిఇ విద్యార్థులకు ఆరు రోజులు వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె జగదీష్ బాబు తెలిపారు. ఈ వర్క్ షాపునందు విద్యార్థులకు ఆర్టి ఫిషియల్ ఇంటలిజెల్స్ ద్వారా డ్రోన్ డెవలప్‌మెంట్‌పై అవగాహన కల్పిస్తారని తెలిపారు. డ్రోన్ తయారి, వినియోగంపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఇసిఇ హెచ్‌ఒడి డి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. వర్క్ షాపుకు ఆర్టిన్ స్మార్ట్, ఇపిఐటి రీసెర్చ్



శిక్షణకు హాజరైన విద్యార్థులు

ల్యాబ్స్ నుండి సిఇఒ వి వరుణ్, కో డైరెక్టర్ ఎల్ సూర్యప్రకాష్, కె ప్రశాంత్, వి చరణ్, ఎస్‌కె రఫి, డి విలియమ్స్ హాజరై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పి శ్రీనివాసరావు, జి శ్రీనివాసరావు, జి కోటేశ్వరరావు, ఎన్ శ్యామల, టి శివలీల, జాన్ వర కుమార్ పాల్గొన్నారు.

బాపట్ల అభివృద్ధికి బ్రేకులు వేశారు : కోన

ప్రజాశక్తి - బాపట్ల

స్పీడుగా వెళ్లే బాపట్ల అభివృద్ధికి కూటమి ప్రభుత్వంలో ఒక్కసారిగా బ్రేకులు పడ్డాయని మాజీ శాసన సభ్యులు కోన రఘుపతి ఆరోపించారు. పట్టణంలోని 7వ వార్డు రావి చెట్టు వద్ద సోమవారం ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తాను శాసన సభ్యునిగా ఉన్న కాలంలో జరిగిన అభివృద్ధి తప్ప ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి వెనక్కి వెళ్లిందని అన్నారు. ప్రస్తుత పాలకులు బాపట్ల ప్రజల అవసరాలు గుర్తించడంలో విఫలం అయ్యారని అన్నారు. వైద్య కళాశాల ఆగిపోతే రఘుపతికి నష్టమేమీ లేదని, ప్రజలే నష్టపోతారని అన్నారు. రఘుపతి లేకపోతే జరిగే నష్టాన్ని ఆనాడే అంచనావేసి చెప్పానని అన్నారు. జిల్లా కేంద్రమైన బాపట్ల అభివృద్ధికి అనుసంధానంగా వైద్య కళాశాల అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి నచ్చచెప్పి పట్టుబట్టి తెచ్చానని అన్నారు. ప్రజలు రఘుపతిని మర్చిపోయారని అన్నారు. దీనివల్ల ప్రజలకే తీరని నష్టం జరిగిందని అన్నారు. సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు విద్యుత్ బిల్లుల్లో ట్రూఅప్ చార్జీల



మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌ఎ కోన రఘుపతి

రూపంలో అదనంగా ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపి సంపద సృష్టించడమేనని రుజువు చేశారని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి అప్పులతో రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నాడని విమర్శలు చేసిన చంద్రబాబు రూ.1.72లక్షల కోట్లు అప్పులు తెచ్చి రాష్ట్ర ప్రజలపై భారాన్ని మోపారని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో చంద్రబాబు పూర్తిగా విఫలమై ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని అన్నారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, వైసిపి నాయకులు సయ్యద్ పీర్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు

ప్రజాశక్తి - వేటపాలెం

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రోటరీ కమ్యూనిటీ హాల్లో సామూహిక సీమంతాలు సోమవారం నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ టీ ఝాన్సీ మాట్లాడుతూ గర్భిణీలు వైద్యుల సలహాల మేరకు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడంతో పాటు ఐరన్ మాత్రలు, పౌష్ఠికాహారం తీసుకోవాలని చెప్పారు. మానసిక ప్రశాంతత ఉండాలని, బాలింతలు ఆరు నెలల పాటు బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని చెప్పారు. పిల్లల ఎదుగుదలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్ఠికాహారం పెట్టాలని, మూడేళ్ళు దాటగానే అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్చాలని అన్నారు. గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా పౌష్ఠికాహారం తీసుకుని పండంటి బిడ్డకు జన్మనివ్వాలని ఆకాంక్షించారు. అనంతరం



గర్భిణీలకు సీతమంతం చేస్తున్న దృశ్యం

గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు చేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ ఎవి సురేష్ బాబు, సెక్రటరీ అక్కల చంద్రశేఖరరెడ్డి, బట్ట మోహనరావు, కె శివరామకృష్ణ, ఊట్ల వెంకటేశ్వర్లు, పోలకం చంద్రశేఖర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సజ్జా పుష్పవల్లి పాల్గొన్నారు.



పనులు పర్యవేక్షిస్తున్న టిడిపి నాయకులు

ఫిల్టర్ బెడ్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతరం రక్షిత మంచినీటి పథకం ఫిల్టర్ బెడ్ల మరమ్మత్తు పనులు శాసన సభ్యులు ఏలూరు సాంబశివరావు సహకారంతో ప్రారంభించారు. రూ.10 లక్షలు నిధులు మంజూరు చేయడంతో పనులు చేస్తున్నారు. నిధులు మంజూరు చేయించిన శాసన సభ్యునికి ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఫిల్టర్ బెడ్లలో ఉన్న పాత ఇసుక, చిప్స్ ప్రోక్లైనర్‌తో తొలగించే పనులు చేస్తున్నారు. స్థానిక టిడిపి నాయకులు గుదే తారాక రామారావు, కొరిటాల వంశీకృష్ణ, నానీ, కె వేణు, సుబ్బారావు, శ్రీను, దప్పులపూడి వేణు పర్యవేక్షించారు.

యానాది సంఘం నాయకుడు మృతి

ప్రజాశక్తి - సంతమాగులూరు



తలపల కృష్ణ

మండలంలోని పాత మాగులూరులోని యానాది కాలనీకి చెందిన ఆ సంఘం నాయకుడు తలపల కృష్ణ గుండెపోటుతో తన నివాసంలో సోమవారం మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన యానాది సంఘం మండల అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. యానాదుల సంక్షేమం, హక్కుల కోసం పోరాటాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి ఎనుబర్ల ఎలమంద, సర్పంచి జిర్రా విజయ బాబు, వివిధ సంఘాల నాయకులు కృష్ణ మృతదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.



పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందజేత

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని బూదవాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థినిలకు అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ వడ్డవల్లి వీరనారాయణ మాట్లాడుతూ సమాజంలో అన్నిటికన్నా చదువు ఒకటే విలువైనదని, చదువు ద్వారా ఏదైనా సాధించవచ్చని అన్నారు. తమ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు అవసరమయ్యే అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. విద్యార్థినిలు చక్కగా చదువుకొని, అవకాశాలు అందిపుచ్చుకోవాలని కోరారు. హెచ్‌ఎం పూసల రఘురామయ్య మాట్లాడుతూ దాతలు ఇచ్చిన సహకారాన్ని విద్యార్థులు చక్కగా వినియోగించుకోవాలని, మంచి భవిష్యత్తు పొందాలని కోరారు. కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్‌ఎం దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు పి శ్రీనివాసరావు, ధనరాజ్, రాఘవ, చంద్ర కుమార్, పుల్లయ్య పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో నేత్రదానం

ప్రజాశక్తి - అద్దంకి



మారం మల్లయ్య

పట్టణంలో కూరగాయల వ్యాపారి మారం మల్లయ్య (80) సోమవారం మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులను రోటరీ బ్లడ్ బ్యాంకు చైర్మన్ చుండూరి మురళీ సుధాకర రావు ప్రోత్సహించడంతో నేత్ర దానానికి అంగీకరించారు. గుంటూరు పెదకాకాని శంకర నేత్రాలయ డాక్టర్ శ్రద్ధా బృందం అద్దంకి వచ్చి మృతుని కార్నియా సేకరించి శంకర నేత్రలయానికి తరలించారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి అలహరి హరిప్రసాద్, మాజీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, చిన్ని మురళీ కృష్ణ, షేక్ మహమ్మద్ రఫీ, అంజాద్ భాషా పాల్గొన్నారు.



విత్తనాలు పంపిణీ చేస్తున్న ప్రోగ్రాం మేనేజర్ శ్రీనివాసరావు

మొక్కలు పెంచాలి

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ క్రాఫ్ట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామ బాలల రక్షణ కమిటీ, బాలల పంచాయతీ అధ్యక్షతన చోడాయిపాలెం, బొబ్బర్లంక, పెనుమూడి, విశ్వేశ్వరం, పిరాట్లంక, తుమ్మల, కారుమూరు, నల్లూరిపాలెం బాలల స్నేహ గ్రామాల్లో న్యూట్రి కిచెన్ గార్డెన్ విత్తనాలు సోమవారం పంపిణీ చేశారు. అంగన్‌వాడి కార్యకర్తలకు ఆ గ్రామ బాలల రక్షణ కమిటీ సభ్యులైన సర్పంచుల చేతుల మీదుగా 14 రకాల విత్తనాలు అందించారు. మేనేజర్ ఎన్ శ్రీనివాసరావు, అంగనవాడి సెక్టార్ సూపర్వైజర్ సునీత, విశ్వేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డిడిఓ కిషోర్ మాట్లాడుతూ కిచెన్ గార్డెన్ న్యూట్రిషన్‌పై ఎంతో శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.

ఆన్‌కాల్ డ్రైవర్స్‌కు ఆహ్వానం

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక ఆర్టీసీ డిపోలో ఆన్‌కాల్ డ్రైవర్స్‌గా పని చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ బి రామ్మోహనరావు తెలిపారు. అభ్యర్థులు హెవీ లైసెన్స్ కలిగి ఉండి 18 నెలలు హెవీ వెహికల్‌పై అనుభవం కలిగి ఉండాలని తెలిపారు. 59 ఏళ్ల లోపు ఉండాలని తెలిపారు. హెవీ లైసెన్స్ ఫోర్సులో ఉండాలని అన్నారు. మెడికల్ ఆఫీసర్ ద్వారా ఫిట్‌నెస్ సర్టిఫికేట్ పొందాలని అన్నారు. ఇతర వివరాల కోసం డిపో అధికారులను 73828 88201, 99592 25708 నంబర్లలో సంప్రదించాలని అన్నారు.

గ్రీవెన్స్‌లో సమస్యలపై వినతి

ప్రజాశక్తి - రేపల్లె

స్థానిక ఆర్‌డిఓ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోమవారం నిర్వహించారు. జై భీమ్ భారత్ పార్టీ నాయకులు దోవా రమేష్ రాంజీ పెనుమూడి నుండి కొల్లూరు వరకు కృష్ణ కరకట్ట రహదారి నిర్మాణంలోని అడ్డంకులు తొలగించి ప్రజా రవాణా పూర్తిస్థాయిలో అందు బాటులోకి తీసుకురావాలని వినతి పత్రం అందజేశారు. భట్టిప్రోలు మండలం పెద్దలంక గ్రామానికి చెందిన నన్నే పాముల నాగేశ్వరరావు ఆర్ అండ్ బి రోడ్డు ఆక్రమణలు తొలగించాలని, రేపల్లె మండలం బేతపూడి శివారు ఉయ్యూరి వారి పాలెం ప్రజలు పంట కాలవలో పూడిక తీయించాలని, చెరుకూరి సాంబోస్ తన ఇంటి నివేసిన స్థలం ప్రక్కన చికెన్ షాపు తొలగించాలని, రేపల్లె మండలం చోడయపాలెంకు చెందిన నలిగల సాల్మన్ రాజు రైస్ కార్డు మంజూరు చేయాలని, అమృతలూరు మండలం ఎడమూరుకు చెందిన ఉప్పాల వీరుల వెంకయ్య వేమూరు మండలం జంపని గ్రామంలో తనకు గల 50సెంట్ల భూమిని సర్వే చేసి హద్దులు చూపించాలని, భట్టిప్రోలు మండలం వెల్లటూరుకు చెందిన సైకం వెంకట సుబ్బారావు వెల్లటూరులో చేతిపంపు మరమ్మత్తు చేయించాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు.



పెయిటింగ్ శిక్షణకు హాజరైన విద్యార్థులు

పందిళ్లపల్లిలో పెయింటింగ్ వర్క్‌షాప్

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రొండా రామకృష్ణారెడ్డి, వేణుగోపాలరెడ్డి ఛారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో ఓల్డ్ స్టూడెంట్స్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌కు చెందిన కుమారి సహిత చిత్రలేఖనం వర్క్‌షాప్ నిర్వహించారు. కాన్వాస్ బ్యాగ్స్ పైన ఆక్రాలిక్ పెయింటింగ్, చార్ట్స్ పైన వాటర్ కలర్స్ ఉపయోగించి ఎన్నో మెలుకువలు నేర్చుకున్నారు. పాఠశాల హెచ్‌ఎం తలమల దీప్తి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో దశరథరామిరెడ్డి, గోపాలరెడ్డి, శ్రీమన్నారాయణ, విద్యాధర్, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

ఫైనాన్స్ కంపెనీల ఆగడాలు అరికట్టాలి

ప్రజాశక్తి - పంగులూరు

గ్రామాల్లో ప్రవేట్ ఫైనాన్స్ కంపెనీల ఆగడాలు పెరిగిపోతున్నాయని, పేదలను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని, వీరి ఆగడాలు తక్షణమే అరికట్టి తమను కాపాడాలని కోరుతూ మండలంలోని బైట మంజులూరు గ్రామ పేదలు తహశీల్దారు సింగారావును కోరారు. తహశీల్దారుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. పేదల అవసరాల గుర్తించిన ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు అప్పులు ఇచ్చి విపరీతమైన వడ్డీలు వసూలు చేస్తున్నారని అన్నారు. ఎవరైనా సకాలంలో కిస్తీ చెల్లించకపోతే వడ్డీల తోపాటు పెనాల్టీలు వసూలు చేస్తున్నారని తెలిపారు. కిస్తీలు మూడు నెలలు ఆగిపోతే ఇళ్ళపై ఈ ఇల్లు తనకాలో ఉందని, దీనిపై సర్వహక్కులు తమకే ఉన్నాయని అంటూ బోర్డులు రాస్తున్నారని తెలిపారు. మానసికంగా పేదలను కృంగదీస్తున్నారని తెలిపారు. రాత్రి 10 గంటల సమయాల్లో ఇళ్లకు వచ్చి రకరకాలుగా ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఇళ్లకు తాళాలు వేస్తామని, నలుగురిలో ఇబ్బంది పెడతామంటూ హింస పెడుతున్నారని తెలిపారు. కూలి, నాలి చేసుకొని జీవించే తమపై అసభ్యంగా మాట్లాడుతూ మానసికంగా కృంగ తీస్తున్నారని చెప్పారు. అప్పు తీసుకున్న వ్యక్తి గుండెపోటుతో చనిపోయిన, బాకీ చెల్లించాల్సిందేనని ఇబ్బంది పెట్టి బాకీలు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఈ బాధలు భరించలేక ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్య ప్రయత్నం చేశారని వినతి పత్రంలో పేర్కొన్నారు. సిపిఎం మండల కార్యదర్శి తలపనేని రామారావు, గుడిపాటి మల్లారెడ్డి మాట్లాడుతూ పేదల దగ్గర అత్యధిక వడ్డీలు వసూలు చేస్తూ ఇబ్బందులు పెడుతున్న ఫైవ్ స్టార్, ఐఐఎఫ్ఎల్, బజాజ్, ఐఆర్ఈపి క్రెడిట్ వంటి 26 సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. పేదలకు ఇచ్చిన రుణానికి మించి మూడు రెట్లు అత్యధిక వడ్డీతో సహా వసూలు చేస్తున్నాయని అన్నారు. గ్రామాల్లో వీళ్ళ ఆగడాలు ఎక్కువయ్యాయని తెలిపారు. వీటిని అరికట్టాల్సిన అవసరం ఉందని కోరారు. అనంతరం తహశీల్దారు సింగారావు మాట్లాడుతూ పేదలు ఇచ్చిన వినతి పత్రాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తానని తెలిపారు. ఎస్ఐ వినోద్ బాబుతో ఫోన్లో మాట్లాడి ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీ యజమానుల ఆగడాలు అరికట్టేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బాధితులు ఐ రమాదేవి, ఎస్ నిర్మల, టి నిర్మల, ఎస్ మాధురి, ఇస్రాయేలు, యోహోను, రవికుమార్, దానియేలు, లాజరు, సుబ్బారావు, కోటయ్య, ఇమ్మానియేలు, అనుక్, రూబేన్, సుధాకర్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్ బాధితులు

హైస్కూల్ గ్రౌండ్‌లో యువకుల హల్‌చల్

- ఇనుప వస్తువులతో రెండు గ్రూపుల ఘర్షణ
- పోలీసులు రావడంతో పరారీ..



హై స్కూల్ గ్రౌండ్లో ఘర్షణ పడుతున్న యువకులు

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ఎన్ఆర్ అండ్ పిఎం హై స్కూల్ మైదానంలో సోమవారం రాత్రి కొందరు యువకులు ఒకరితో ఒకరు గొడవలు పడుతూ పెద్ద, పెద్దగా కేకలు వేస్తూ ఘర్షణ పడ్డారు. వారి వద్ద ఇనుప వస్తువులు ఉండటంతో అదే ప్రాంగణంలో ఉన్న కొందరు పట్టణవాసులకు అక్కడ ఏం జరుగుతుందో అర్థం కాక భయంతో వణికిపోయారు. సమాచారం తెలుసుకున్న ఒకటో పట్టణ పోలీసులు హైస్కూల్ గ్రౌండుకు చేరుకున్నారు. పోలీసులు వస్తున్నారని గ్రహించిన ఆ యువకులు గ్రౌండ్ చుట్టు పరుగులు తీశారు. ఆ ప్రాంతం నుండి పరారయ్యారు. ఒకటో పట్టణ సిఐ సుబ్బారావు, ఎస్ఐ రాజ్యలక్ష్మి స్థానికులను విచారించారు. ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. వారి నుండి వివరాలు సేకరిస్తున్నారు. ఆ యువకులు ఎవరు? ఎందుకు గొడవ పడ్డారు? గొడవకు కారణాలేంటి? అనే విషయాలు పోలీసు విచారణలో తెలియాల్సి ఉంది. మత్తుమందు, మాదకద్రవ్యాలకు బానిసలైన కొందరు యువకులు రాత్రి వేళలో ఇలాంటి గొడవలకు పాల్పడుతు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రజలు అంటున్నారు. పోలీసులు రాత్రి వేళలో ప్రత్యేక గస్తీ నిర్వహించి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



స్థానికలను విచారిస్తున్న సిఐ సుబ్బారావు

ప్రిపేర్ సంస్థ ఆధ్వర్యంలో పంట సాయం

ప్రజాశక్తి - వేటపాలెం

రైతు శ్రేయసే ధ్యేయంగా ప్రిపేర్ సంస్థ పనిచేస్తుందని సంస్థ కో ఆర్డినేటర్లు ఎం రవిచంద్ర, టి ఆశ తెలిపారు. మండలంలోని పందిళ్ళపల్లిలోని ప్రిపేర్ సేవ సంస్థ కార్యాలయం నందు రైతులకు పంట సాయంపై సమావేశం పోమవారం నిర్వహించారు. సమావేశంలో కోఆర్డినేటర్లు మాట్లాడుతూ రైతులకు మెరుగైన జీవన ఉపాధి కల్పించే ఉద్దేశంతో వ్యవసాయ పద్ధతులు, అవసరమైన సాధనాలు సమకూరుస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భముగా మండల పరిధిలోని చల్లారెడ్డిపాలెం, అక్కయ్యపాలెం, కొత్తపాలెం, బొచ్చుల వారిపాలెం గ్రామాల్లోని రైతులు 29మందికి రూ.6.10లక్షలు ఒక్కొక్కరికి రూ.25వేల చొప్పున రుణాలు అందజేశారు. రైతులకు ప్రకృతి వ్యవసాయంపై సంపూర్ణ అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించే పద్ధతులు నేర్పుతున్నట్లు చెప్పారు. పంటల్లో వచ్చే చీడపీడలు, తెగుళ్ల నివారణకు, జీవామృతం, ఆకులు, నూనె కషాయాల వినియోగం కొరకు క్షేత్రస్థాయిలో రైతులకు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎం వెంకటేశ్వర్లు, ఆర్ ప్రసన్నకుమార్‌రెడ్డి, సిహెచ్ మయూరి, ఎస్‌వి రమణారెడ్డి, కమ్యూనిటీ హెల్త్ నర్సులు టి దేవమణి, ఎ మెర్సీ, ఎం పావని, బి రాజకుమారి, ఈ స్వాతి, డి జ్యోతి, పి భవాని, కె మంజుల, ఎస్ హేప్సిబా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కోఆర్డినేటర్లు రవిచంద్ర, ఆశ

సొసైటీ అధ్యక్షులుగా 'స్వామి'

ప్రజాశక్తి - పంగులూరు



అల్లంనేని బ్రహ్మానంద స్వామి

మండలంలోని జాగర్లమూడి వారిపాలెం వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షునిగా ముప్పవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు అల్లం నేని బ్రహ్మానంద స్వామి మంగళవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సొసైటీ కార్యాలయంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. బ్రహ్మానంద స్వామి గతంలో వాటర్ డిస్టిబ్యూటర్ కమిటీ చైర్మన్‌గా, ముప్పవరం గ్రామ సర్పంచిగా పనిచేశారు. టిడిపి సీనియర్ నాయకునిగా పేరున్న బ్రహ్మానంద స్వామిని జాగర్లమూడి వారిపాలెం సొసైటీ త్రి మెన్ కమిటీ అధ్యక్షులుగా ఎంపిక చేశారు. ఆయన తోపాటు సభ్యులుగా కశ్యాపురం గ్రామానికి చెందిన దూళిపాళ్ల ప్రసన్నాంజనేయులు, రేణింగవరంకు చెందిన మట్టకొయ్య బ్రహ్మయ్య ప్రమాణం చేయనున్నారు.



నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

రాత పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని రావూరిపేట యుపి పాఠశాల, ఉర్దూ స్కూల్ నందు హృదయ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేర్ల రాజగోపాల్, షేక్ మహమ్మద్ జానీ, షేక్ మొహమ్మద్ అలీ, జోగి ఆదాం, కాకునుల్ల రమేష్ బాబు ఆర్థిక సహకారంతో రాత పుస్తకాలు సోమవారం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా హృదయ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాకునుల్ల రమేష్ బాబు మాట్లాడుతూ నోటు పుస్తకాలు వినియోగించుకొని చక్కగా చదువుకోవాలని కోరారు. పాఠశాల హెచ్ఎం దీక్షితులు మాట్లాడుతూ ఎంతో సహృదయంతో హృదయ ఫౌండేషన్ అందించిన పుస్తకాలు సద్వినియోగం చేసుకొని చదవడం, వ్రాయడం నేర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు బుద్ధి శ్రీను, బొడ్డు శివయ్య, పెద్దిరెడ్డి సుధాకరరెడ్డి, వైకెవి సోమరాజు, పేరిసెట్ల బ్రహ్మయ్య, ఉపాధ్యాయులు ఎ వీరాచారి, సిహెచ్ రామారావు పాల్గొన్నారు.




ఉపకార వేతనాలు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేత

ప్రజాశక్తి - వేటపాలెం

చీరాలకు చెందిన శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో మండలంలోని పందిళ్ళపల్లి ఉన్నత పాఠశాల్లో చదువుతున్న ఐదుగురు నిరుపేద విద్యార్థులకు ఉపకార వేతనాలు సోమవారం అందజేశారు. సమితి సెక్రటరీ విఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ చదువు పట్ల ఆసక్తి ఉండి, బాగా రాణిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోని ఐదుగురు పేద విద్యార్థులకు ప్రతి ఏటా స్కాలర్‌షిప్ అందజేస్తున్నామని అన్నారు. ఈ ఏడాది కూడా కొన్ని పాఠశాలలు ఎంపిక చేసామని తెలిపారు. ఒక్కొక్క విద్యార్థికి రూ.500 చొప్పున, మూడు నెలల పాటు అందజేస్తామని తెలిపారు. పందిళ్ళపల్లి హైస్కూల్లో నిరుపేద విద్యార్థులైన కొండమంచలి విరూపా, దేవరకొండ రామ్, పింజల సూర్యతేజ దత్త, అంపాబత్తుని ఆకాష్ రామ్, యాదల శాంతా కుమారి ఒక్కొక్కరికి రూ.500 చొప్పున అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం తలమల దీప్తి, స్టాఫ్ సెక్రటరీ బుద్ధి మోహనరావు, బుద్ధి ప్రసన్నాంజనేయులు పాల్గొన్నారు.



సహాయనిధి చెక్కులు అందజదేస్తున్న మంత్రి స్వామి


సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రజలకు మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వంపై వైసిపి బ్లూ మీడియా ఆదే పనిగా విషం చిమ్ముతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆగ్రహం వ్యక్త చేశారు. టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పాలేటిపాడు గ్రామానికి చెందిన రాయపూడి సుబ్బారావుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.5,02,021 , సాధువారిపాలెం కు చెందిన పాటిబండ్ల సుమలత కురూ.65,000 రూపాయల చెక్కును మంత్రి చేతులు మీద అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కె. యోహాను, టిడిపి గ్రామ అధ్యక్షుడు మక్కెన శ్రీనివాస్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరణ

టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రజలనుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్ని అర్జీలను అక్కడికక్కడే పరిష్కరించారు.



మంత్రికి మొక్కను అందజేస్తున్న నిర్మాల జ్యోతి

బీసీ వసతి గృహాల్లో.. అడ్మిషన్లు పెంచాలి : మంత్రి

ప్రజాశక్తి-టంగుటూరు

జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టల్లో అడ్మిషన్లు పెంచాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. జిల్లా బీసీ సంక్షేమ అధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్.నిర్మలజ్యోతి తూర్పునాయుడు పాలెంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంక్షేమం, హాస్టళ్లలో ప్రవేశాల పెంపు తదితర అంశాలపై మంత్రి ఆమెతో చర్చించారు. అనంతరం మంత్రి స్వామి మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కలిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై దృష్టి సారించాలని మంత్రి స్వామి సూచించారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని ఎఆర్‌సి అండ్ జివిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఒకేషనల్ కోర్స్‌లో బోధించేందుకు పార్ట్ టైం లెక్చరర్, అతిథి అధ్యాపకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లుగా ప్రిన్సిపల్ ఎం.సౌజన్య సోమవారం తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ సర్టిఫికెట్లతో ఈనెల జులై 31న ఉదయం 10 గంటలకు హాజరు కావాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను మేరకు ఎంపిక చేయనున్నట్లు ఆమె తెలిపారు.

స్మార్ట్ మీటర్లను నిలుపుదల చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె. మాబు

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

ప్రజలపై భారాలు మోపే విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును తక్షణమే నిలుపుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని అమ్మనబ్రోలులో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినియోగదారులను కొల్లగొట్టే స్మార్ట్ మీటర్లను ఆపాలని కోరుతూ సోమవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాబు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు వల్ల ప్రజల పై అదనపు భారాలు పడతాయన్నారు. ఈపాటికే ట్రూఅప్ చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై అదనం భారం మోపినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఆదానీ కంపెనీతో సెకీ ఒప్పందం చేసుకొని అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి రూ. 1750 కోట్ల ముడుపులు తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో స్మార్ట్ మీటర్లు పగుల గొట్టాలని కూటమి నేతలు పిలుపునిచ్చినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తరువాత స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తూ ప్రజలపై భారం మోపుతుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు చేసిన వాగ్దానం ప్రకారం స్మార్ట్ మీటర్లు బిగింపును రద్దు చేయాలన్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రమాదకర విద్యుత్ సంస్కరణలు, చట్టసవరణలను నిలిపి వేయాలని కోరారు నిరంతరం ప్రజల పక్షాన నిలబడి కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఆవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విదానాలపై పోరాడి ప్రజలను ఐక్యం చేసి చైతన్యపరిచేది సిపిఎం, ఇతర వామపక్షాలే అని తెలిపారు. ఆ పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జె.జయంతిబాబు, టి.శ్రీకాంత్ , రావెళ్ళ వెంకట్రావు పాల్గొన్నారు.

చీమకుర్తి: స్మార్ట్ మీటర్ల ఎర్పాటును ఎక్కడికి అక్కడే అడ్డుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు తెలిపారు. స్థానిక పంగులూరి కష్ణయ్య భవనంలో సిఐటియు మండల కమిటీ విస్తృత సమావేశం బి.ఓబులేసు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలం సుబ్బారావు మాట్లాడుతూ ప్రజలపై విద్యుత్ భారాలు మోపటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకున్నట్లు



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె. మాబు

తెలిపారు. ప్రజలపై భారాలు మోపే విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలన్నారు. ఈ పాటికే బిగించిన స్మార్ట్ మీటర్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ, ఇంధనపు సర్దుబాటు ఛార్జీలను రద్దు చేయాలని, ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాల కోరుతూ ఆగస్టు 5న ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయాల ఎదుట నిర్వహిస్తున్న ధర్నాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, నాయకులు, పాలేటి ఏడుకొండలు, నుగ్గు శ్రీను, ఇ. నాగయ్య, దాసరి సురేష్, జి.అప్పలనాయుడు, రాఘవరెడ్డి, జోగల్, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు సిటీ : స్మార్ట్ మీటర్లు వద్దు – విద్యుత్ భారాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. నగరంలోని 48, 49 డివిజన్ల పరిధిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ



చీమకుర్తిలో మాట్లాడుతున్న కాలం సుబ్బారావు

వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. మౌలిక హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర ఉపాధ్యక్షుడు జి. రమేష్, ఐఎఫ్‌టియు నాయకుడు రాజశేఖర్, ఎఐఎఫ్‌టియు నాయకుడు ఎంఎస్. సాయి మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు వల్ల ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. రీఛార్జ్ అమౌంట్ అయిపోగానే విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రమాదం ఉందన్నారు. ఇది పేద, మధ్యతరగతి వర్గాలపై తీవ్ర ప్రభావం చూపు తుందనానరు. విద్యుత్ ఛార్జీలు వారి ఇష్టాను సారం పెంచే ప్రమాదం ఉందన్నారు.కేంద్రంలో మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రభుత్వం, ముఖ్యంగా టిడిపి అధాని గ్రూప్‌లాంటి కార్పొరేట్ సంస్థలకు విద్యుత్ రంగాన్ని అప్పగిస్తూ ప్రజా ఆస్తులను ప్రైవేటీకరణ చేయడాన్ని వారు విమర్శించారు. ప్రజలకు మేలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన పాలకులు, ఇప్పుడు కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలను చైతన్యపరచి స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులను ప్రశ్నిం చాలన్నారు. ప్రభుత్వం దిగిరాకపోతే ప్రజా పోరాటం రూపం దాల్చుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీకటి శ్రీనివాసరావు, టి.మహేష్, సిహెచ్. రాంబాబు, ఎన్. వీరస్వామి, భీష్మారచారి, మాలకొండయ్య, ఐద్వా నగర కార్యదర్శి జి. , టివి.సుబ్బారావు, సుబ్బారావు పాల్గొన్నారు.



ఒంగోలులో ప్రచారం నిర్వహిస్తున్న ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

తమ సమస్యలు పరిష్కారం అవుతాయనిఆశతో పిజిఆర్ఎస్‌కు వచ్చే అర్జీదారుల సమస్యలపై, సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. క్షేత్ర స్థాయిలో అర్జీలను క్షుణ్ణంగా పరిశీలన చేసి, అర్జీదారులు సంతప్తిచెందేలా పరిష్కారం చూపాలని సూచించారు.కలెక్టరేట్‌లోని మీకోసం సమావేశహాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా కలెక్టర్, జేసీ గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి బి . చిన్న ఓబులేసు ప్రజల నుంచి సోమవారం ఆర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ, రీఓపెనింగ్ లేకుండా నిర్ణీత గడువులోపు అర్జీలకు పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకమార్ ,



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, జేసీ గోపాల కృష్ణ

శ్రీధర్ రెడ్డి, జాన్సన్, పార్థసారథి, కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

వివాహానికి ముందు ఎదుర్కొనే సవాళ్లు, సంబంధిత విషయాలపై మార్గదర్శకత్వం పొందేలా ఏర్పాటు చేసిన ప్రీ-మెరిటల్ కౌన్సెలింగ్ కేంద్రాల సేవలపై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్‌పోస్టర్‌ను కలెక్టర్ తమీమ్ అన్సారియా , సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాల కష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఐసిడిఎస్ పీడీ సువర్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న తిరుపతయ్య

విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి

ప్రజాశక్తి-శింగరాయకొండ

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన అందించాలని డైట్ కళాశాల లెక్చరర్ జి.తిరుపతయ్య తెలిపారు. శింగరాయకొండ లోని శ్రీరామ్ నగర్ మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం, పాఠ్య పుస్తకాల సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థితో ప్రత్యేకంగా మాట్లాడి విద్యా బోధన గురించి పూర్తి సమాచారం సేకరించారు. విద్యార్థుల పుస్తకాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ కత్తి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయురాలు పి.సునందగ్రేస్ దినకుమారి, బి.రమాదేవి, కొండయ్య,ఎం.ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.